


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 117, పేజీలు - 08

మంగళవారం, ఆగష్టు 27, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## హైడ్రా కూల్చివేతలతో సొంత ఎమ్మెల్యేల్లో అసంతృప్తి.?

**- రేవంత్ రాజకీయంగా ఎలా తట్టుకుంటారు.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయం అంతా ఇప్పుడు హైడ్రా కూల్చివేల చుట్టూ తిరుగుతోంది. హైడ్రాకు మద్దతుగా ప్రజలు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువుల్ని కబ్జాల నుంచికాపాడకపోతే తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించనట్లేనని సొంత వాళ్లు ఉన్నా సరే వదిలి పెట్టబోనని ప్రకటించేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఇప్పటి వరకూ హైడ్రా కూల్చివేతలకు మద్దతుగా మాట్లాడుతున్న వారు చాలా పరిమితంగానే ఉన్నారు. కానీ వ్యతిరేకించేవారు మాత్రం ఎక్కువగా కనిపిస్తున్నారు. ఇది రాజకీయంగా కీలకమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**కూల్చివేతలు ఖచ్చితంగా రాజకీయ అంశమే**

హైడ్రా కూల్చివేతలు చెరువుల్ని కబ్జా చేసిన వారి భరతం పట్టడానికనని చెబుతున్నారు. కానీ ఈ చెరువుల్ని సామాన్యులు ఎవరూ కబ్జా చేయలేరు. సామాన్యులు చెరువు శిఖం భూమిలో చిన్న షెడ్డు కూడా వేయలేడు. కానీ రాజకీయ నేతలు చేతిలో అధికారం ఉన్న వారు మాత్రం, శిఖం భూములే కాదు భారీ అంతస్తుల నిర్మాణాలు కూడా పూర్తి చేస్తారు. వారికి అడ్డం ఉండదు. గత పదిహేను ఇరవై ఏళ్లుగా వివిధ చెరువులను కబ్జా చేయడం శిఖం భూముల్లో ఉన్న 6లో

## 5 కొత్త జిల్లాల ఏర్పాటు

**- గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్రపాలిత ప్రాంతం లడఖ్‌కు సంబంధించి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లడఖ్‌లో కొత్తగా మరో 5 జిల్లాలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సోమవారం వెల్లడించారు. ఇప్పటివరకు లడఖ్‌లో కేవలం 2 జిల్లాలు మాత్రమే ఉండగా తాజాగా 5 జిల్లాలు ఏర్పాటుతో మొత్తం జిల్లాల సంఖ్య 7కు పెరగనుంది. ఈ క్రమంలోనే కొత్త జిల్లాల పేర్లను కూడా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇక కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఫలాలను లడఖ్‌లోని ప్రతీ ఇంటికి అందజేయాలనేదే 6లో

## ఎల్ఆర్ఎస్ ఒక్క రూపాయి కట్టొద్దు


**- ప్రజలకు హరీష్ రావు సూచన**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ అమలుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎల్ఆర్ఎస్ ఫ్రీ అని చెప్పిన హస్తం పార్టీ ఇప్పుడు ఎందుకు డబ్బులు వసూలు చేస్తోందని విమర్శించారు. ప్రతీదానికి డబ్బులు వసూలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల వేళ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) ను పూర్తిగా ఉచితంగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. ఇదే సమయంలో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ఎవరూ ఒక్క రూపాయి కూడా చెల్లించవద్దని హరీష్ రావు సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎల్ఆర్ఎస్‌ను పూర్తి ఉచితంగా అమలు చేయాలని సీఎంను కోరుతున్నట్లు చెప్పారు. ఒకవైపు రుణమాఫీ కాక రైతు బంధు రాక రైతులు ఆవేదన చెందుతున్నారని మరోవైపు విషజ్వరాలతో సామాన్య ప్రజలు ఆస్పత్రుల పాలై, ఖర్చులు భరించలేక అల్లాడిపోతున్నారని హరీష్ రావు చెప్పారు. ఇలాంటి ప్రధానమైన సమస్యలను పరిష్కరించి ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయాలని కలెక్టర్ స్థాయి నుంచి పంచాయతీ కార్యదర్శి 6లో

## జగన్ చేయనిది చేసి చూపిస్తున్న చంద్రబాబు

**- నెలలో రెండు సార్లు మస్ట్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ బయటకు వచ్చింది చాలా తక్కువ. తొలి మూడు సంవత్సరాలు ఆయన తాడేపల్లి ప్యాలెస్ కు పరిమితంఅయ్యారు. అయితే చివరి రెండేళ్లు బయటకు రావడం ప్రారంభించారు. ప్రజల మధ్యలోనే సంక్షేమ పథకాలకు బటన్ నొక్కేవారు. అయితే జగన్ బయటకు అడుగుపెడితే పరదాలు, ఫుల్ సెక్యూరిటీ కనిపించేది. జన సమీకరణ భారీగా చేసేవారు. కానీ అందుకు విరుద్ధంగా సాగుతోంది చంద్రబాబు ప్రయాణం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 75 రోజులు దాటుతోంది. సీఎం చంద్రబాబు నుంచి ఎమ్మెల్యేల వరకు ఎక్కడా ఆర్భాటం చేయడం లేదు. నెలలో విధిగా రెండుసార్లు సీఎం చంద్రబాబు ప్రజల మధ్యకు వస్తున్నారు. ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎక్కడ 6లో

## తెలంగాణలో వైరల్ ఫీవర్స్ విజృంభణ

**- ఒకేరోజు ఆరుగురు మృతి**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆస్పత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. వైరల్ ఫీవర్స్‌తో ఒకే రోజు ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గంగాదేవిపాడు గ్రామంలో ఈడుపుగంటి సామ్రాజ్యం (67) అనే మహిళకు వారం కింద జ్వరం రావడంతో ఆస్పత్రిలో చేరారు. అక్కడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. అటు, ఇదే మండలం బ్రహ్మాళకుంటకు చెందిన బానోతు కృష్ణ (50)కు వారం కింద ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో కల్లూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. రెండు రోజుల కిందటే ఇంటికి వచ్చి పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. అలాగే, కామారెడ్డి - సదాశివనగర్ మండలంలోని భూంపల్లికి చెందిన మనస్విని (11)కి 6లో

## త్వరలో 35 వేల ఉద్యోగాల భర్తీ

**- ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కు అందించిన సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే 35 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నట్లు ప్రకటించారు. యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తీర్ణులై మెయిన్స్ కోసం సిద్ధమవుతోన్న తెలంగాణ అభ్యర్థులకు 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద రూ.లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 135 మంది లబ్ధిదారులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఏర్పాటైన 90 రోజుల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని అన్నారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని.. రాష్ట్రం నుంచి అత్యధికంగా సివిల్ సర్వెంట్లు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. మెయిన్స్‌లో పాసై ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి సైతం రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు.

**20 వేల మందికి శిక్షణ**

చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని సీఎం రేవంత్ అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా ప్రస్తుత విద్యా సంవత్సరంలో యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తున్నామని వచ్చే 6లో

## ఆ మూడు నిర్మాణాలు కూల్చే దమ్ముందా.?

6లో

**- రేవంత్ సర్కార్‌కు తెలంగాణ బీజేపీ సవాల్**



## పోలీసులకు హైదరాబాద్ సీపీ వార్నింగ్

**- ఆ పని చేస్తే ఇక డిస్మిస్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పోలీసులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. లంచాలు, వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ ఆరోపణ నిజం అయితే ఉద్యోగం నుంచి పూర్తిగా డిస్మిస్ చేస్తామని తేల్చి చెప్పారు. పలుమార్లు హెచ్చరించినా కూడా తీరు మార్చుకోని ఉన్నతాధికారులపై నిఘా పెడతామని కోత్తకోట శ్రీనివాస్ తెలిపారు.

**డ్రగ్స్ పైన కూడా వార్నింగ్**

హైదరాబాద్ లో మరోసారి భారీగా డ్రగ్స్ ను పట్టుబడడంతో మరోసారి 6లో

## తిరుపతి టీడీఆర్ అక్రమాలు తేలుస్తాం

**- మంత్రి నారాయణ**



**తిరుపతి (ప్రశ్న న్యూస్)** తిరుపతి నగరపాలక సంస్థ సంస్థలో (తిరుపతి కార్పొరేషన్)లో జరిగిన అక్రమాలపై తప్పు చేసిన వారి మీద త్వరలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన వారు ఎవ్వరూ తప్పించుకోలేరని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ చెప్పారు. తిరుపతిలో సోమవారం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తీరుప తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థలో టీడీఆర్ బాండ్ల పంపిణీలో భారీ మొత్తంలో అవినీతి జరిగిందని, ఈ వ్యవహారంపై ఇప్పటికే ఏసీబీ విచారణ మొదలైందని చెప్పారు. తిరుపతి టీడీఆర్ బాండ్ల పంపిణీ 6లో

## రేవంత్‌కు జైలు ముప్పు

**- నారాయణ సంచలనం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సీపీఐ నారాయణ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసారు. హైదరాబాద్ లో హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేత పైన స్పందించారు. నాగార్జున ఎఫ్‌టీఎల్‌లోనే నిర్మాణం చేశారని తెలిపారు. హైడ్రా పనితీరు అభినందనీయమని కొనియాడారు. ఎన్ కన్వెన్షన్ విషయంలో నాగార్జున నుంచి డబ్బులు వసూలు చేసి చెరువు నిర్మాణం చేయాలన్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ పై ఒత్తిడి ఖాయమంటూనే కీలక హెచ్చరిక చేసారు. హైడ్రా కూల్చివేతలతో బడా బాబులు అయినా జైలుకు వెళ్లాల్సి వస్తుంది లేకుంటే వారి ఒత్తిడితో ముఖ్యమంత్రి రేవంత్ అయినా జైలుకు వెళ్లే ప్రమాదం ఉందని సీపీఐ నారాయణ సంచలన కామెంట్స్ చేసారు. రేవంత్ రెడ్డి పులి మీద సవారీ చేస్తున్నారని మధ్యలో ఆపేస్తే పులి తినేస్తుందని అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన జన్మస్థలం జైళ్లను బాగుచేయాలన్నారు. న్ కన్వెన్షన్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బుసకొట్టి ఊరుకున్నారన్నారు. హైడ్రా పనితీరు అభినందనీయమని కొనియాడారు.ప్రభుత్వ ఆఫీస్‌లు కూడా కూల్చాలని ఎంఐఎం అంటోందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్ష సమావేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రైవేటు నిర్మాణలును ప్రభుత్వ సంస్థలతో పోల్చడం తప్పు అని నారాయణ పేర్కొన్నారు. 6లో

# సారు నా కొడుకులు అన్నం పెడతలేరు

## - వృద్ధురాలు ఆవేదన, పోలీసులకు ఫిర్యాదు

కరీంనగర్ (ప్రశ్న న్యూస్) నవ మాసాలు మోసి తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పురిటి నొప్పులను సైతం భరించి తన పిల్లలకు జన్మనిస్తుంది తల్లి. మరి కన్న తల్లి పేగు తెంచుకొని పుట్టిన పిల్లలే తల్లిదండ్రులను భారంగా భావిస్తున్నారు . జన్మ ఇచ్చిన తల్లిదండ్రులు పిల్లలను పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేస్తే చివరకు తల్లిదండ్రులను అనాథలుగా మిగిలిస్తున్నారు. పిల్లలను కనడం పెంచి పెద్ద చేయడం మీ బాధ్యత తర్వాత ఆస్తులు పంచుకొని వెళ్లిపోవడం మా హక్కు అన్న విధంగా వ్యవహరిస్తున్నారు నేటితరం. తండ్రి మరణిస్తే ఒంటరిగా ఉన్న తల్లికి బుక్కెడంత బువ్వ పెట్టేందుకు కూడా వెనకాడుతున్నారు కడుపున పుట్టిన పిల్లలు. పూరిగుడిసెలో ఉంటూ తలదాచుకుంటున్న ఓ వృద్ధురాలు తన పిల్లలు పట్టించుకోవడం లేదంటూ పోలీసులను ఆశ్రయించింది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు కు చెందిన నరసవ్వ తన కొడుకులు బుక్కెడంత అన్నం కూడా పెట్టడం లేదంటూ తిమ్మాపూర్ పోలీసులను ఆశ్రయించింది. నరసవ్వకు పుట్టిన నలుగురు కుమారులను పెంచి పోషించి ప్రయోజకులను చేస్తే ఆస్తిపాస్తులను పంచుకున్నారే కానీ తన కష్టసుఖాలను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేసింది. భర్త మరణాంతరం నుంచి ఒంటరిగా ఉంటున్న నరసవ్వ నలుగురు కుమారులు ఉన్న అనాథగా మారిన పరిస్థితి ఏర్పడిందంటూ తన దీన పరిస్థితిని పోలీసులకు విన్నవించుకుంది. అయితే అలుగునూరు గ్రామంలోని ఓ పూరి గుడిసెలో జీవనం కొనసాగిస్తున్న నరసవ్వకు బొక్కెడంత అన్నం కూడా పెట్టడం లేదంటూ పోలీసులను ఆశ్రయించింది. తనపై నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న తన కుమారులను పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిందిగా పోలీసులను కోరుతోంది నరసవ్వ. అయితే తల్లిపై వ్యవహరిస్తున్న తీరుపై తన కుమారులతో మాట్లాడి నచ్చచెప్పుతామని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ ఎస్ఐ చేరాలు నరసవ్వకు హామీ ఇచ్చారు. ఏది ఏమైనాప్పటికీ సమాజంలో ఎన్ని మార్పులు వచ్చినా పిల్లలు తమ తల్లిదండ్రులపై చూపిస్తున్న వివక్ష మాత్రం మారడం లేదు ఎన్ని చట్టాలు వచ్చినా కూడా వీరితీలలో



మాత్రం మార్పు రావడం లేదు. వృద్ధాప్య సమయంలో తల్లిదండ్రులను చూసుకోనట్లయితే సిటిజన్ యాక్ట్ ప్రకారం ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. మరి వృద్ధురాలు నరసవ్వకు పోలీసులు ఏ విధమైన న్యాయం చేకూరుస్తారో వేచి చూడాల్సి ఉంది.

# కలియుగ భగీరథుడు సీఎం రేవంత్ రెడ్డి

## - మెట్టు సాయికుమార్

**చెరువుల కబ్జాను అడ్డుకుంటున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు**

**సీఎంకు మత్స్యకార కుటుంబాలు రుణపడి ఉంటాయి**

**హైడ్రాను స్వాగతిస్తున్న ప్రజలు, ప్రజా సంఘాలు**



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) హైదరాబాద్ మహానగరంలో చెరువులని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ అన్నారు. తెలంగాణను 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ సర్కారు హయంలో కబ్జా రాయుళ్లు రెచ్చిపోయారని , వాళ్ల వల్లే చెరువులు అన్యాక్రాంతం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంపదను దోచుకొని కబ్జా చేసే అధికారం ఎవరికీ లేదన్నారు. సోషల్ మీడియా ఉంది కదా అని కొందరు నాయకులు ప్రభుత్వం చేసే పనులపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని సాయి కుమార్ మండిపడ్డారు. చెరువులు కుంటలపై మత్స్యకారుల కుటుంబాలు ఆధారపడి ఉంటాయని వాటిని సంరక్షించేందుకు సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. హైడ్రా ద్వారా ప్రజల నుంచి వస్తున్న స్పందన అమోఘమని, దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సీఎంను కోరుతున్నట్లు చెప్పారు.

# ఢిల్లీకి బీఆర్ఎస్ బలగం

## - నేడు కవితకు బెయిల్ వస్తుందన్న నమ్మకమేనా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , హరీష్ రావుతోపాటు 20మంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయి జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై నేడు సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఖచ్చితంగా బెయిల్ వస్తుందన్న నమ్మకంతో కేటీఆర్ ఉన్నారు. అందుకే జైలు నుంచి వచ్చే కవితకు స్వాగం చెప్పేందుకు అందరితో కలిసి వెళ్తున్నట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కవిత మార్చి పదిహేనో తేదీ నుంచి జైల్లో ఉన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా క్రమంగా దిగజారుతోంది. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితులకు వరుసగా బెయిళ్లు వస్తున్నాయి. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు బెయిల్ కూడా ఇచ్చింది. కవిత తరఫున ప్రముఖ లాయర్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తున్నారు. దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందని బీఆర్ఎస్ నమ్మకం పెట్టుకుంది.

### - కవితకు బెయిల్ వస్తుందని గట్టి నమ్మకంలో బీఆర్ఎస్

కవితకు వచ్చే వారంలో బెయిల్ వస్తుందని గత నెలాఖరులో కేటీఆర్ భావం వ్యక్తం చేశారు. అయితే బెయిల్ రాలేదు. వాయిదా పడింది. ఇప్పుడు విచారణ జరుగుతూండటం సీబీఐ, ఈడీ కూడా బెయిల్ విషయంలో పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం లేదని భావిస్తున్నారు. ఇప్పటికే సుదీర్ఘ కాలంగా కవిత జైల్లో ఉన్నారు. సీబీఐ చార్జిషీట్లు కూడా నమోదు చేసింది. దర్యాప్తుకూడా పూర్తయిందని తెలిపింది. ఈ క్రమంలో బెయిల్ అవకాశాలు మెరుగుపడినట్లుగా బీఆర్ఎస్ న్యాయవిభాగం నిపుణులు అంచనా వేస్తున్నారు. మరో వైపు రాజకీయ పరమైన కారణాలు కూడా కవితకు బెయిల్ దక్కడానికి కారణం కాబోతున్నాయని కొంత కాలంగా ప్రచారం గుప్పుమంటోంది. కానీ అలాంటి ప్రచారం కోర్టుల్ని అవమానించడమేనని జేపీ నేత బండి సంజయ్ ఘాటు గా తిప్పికొడుతున్నారు.

### - కవితకు బెయిల్ వస్తే మారిపోనున్న రాజకీయాలు

కవితకు బెయిల్ వస్తే తర్వాత తెలంగాణలో రాజకీయ పరిణామాలు కూడా వేగంగా మారే అవకాశం ఉంది. కేసీఆర్ చాలా కాలంగా బయట కనిపించడం లేదు. ఆయన పూర్తిగా ఫామ్ హౌస్ కే పరిమితయ్యారు. ఇటీవలి కాలంలో పార్టీ నేతల్ని కూడా కలవడం లేదు. కవిత జైల్లో మగ్గిపోతూండటం వల్లనే ఆయన మానసిక వేదనకు గురవతున్నారని.. కకవిత విడుదలైన తర్వాత కేసీఆర్ రాజకీయంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని బీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు.

### - బెయిల్ వస్తే ఘనస్వాగతం పలకనున్న ఎమ్మెల్యేలు

కవితకు మంగళవారం బెయిల్ లభిస్తే తీహార్ జైలు నుంచి ఆమెకు పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికే అవకాశం ఉంది. తర్వాత కవిత రాజకీయ భవిష్యత్ పై ఆమె నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# సిఐ ప్రసాద్ రావు

## స్పెషల్ డ్యూటీలపై సిబ్బందికి సూచనలు



శ్రీశైల( ప్రశ్న న్యూస్)శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శెలవు సోమవారం కావడం తొ భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున భక్తులకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సాక్షి గణపతి, హటకేశ్వరం, బస్టాండ్ ఏరియా, నంది మండపంనంది సర్కిల్, పాతాళగంగ, డొనేషన్ కౌంటర్ దగ్గర పోలీస్ సిబ్బందికి డ్యూటీలు వేసి తగిన సూచనలు ఇవ్వడమైనది.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో మాదిరి ప్రిథ్వీరాజ్

పటాన్‌చెరు (ప్రశ్నన్యూస్) శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలో గల



శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సందర్శించారు.శ్రీ వేణుగోపాల స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన చిన్నారులకు పృథ్వీరాజ్ జ్ఞాపికలు అందించారు.అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అనంతరం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ శ్రీ వినాయక ఆలయంలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలకు పృథ్వీరాజ్ హాజరయ్యారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ప్రక్రియకు ఆస్పత్రుల కిరికిరి

**- ఆమోదం తెలుపకుండా కాలయాపన**

**- గత సర్కారులో ఆగని సీఎం స్పెషల్ స్కీం**

**- కాంగ్రెస్ హయాంలో ఆస్పత్రుల పేచీలు**

హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) ముఖ్యమంత్రి సహాయ నిధి. ఈ పథకం పేరు వింటే పేదలు పులకించిపోతారు. తమకు జరిగిన ఆరోగ్య ఖర్చులో కొంత మేర సీఎం సహాయ నిధి నుంచి భర్తీ చేసుకుని ఆర్థికంగా కాస్త కోలుకుంటారు. ఈ స్కీం ఉపయోగం వల్లే పేదలు , దిగువ మధ్య తరగతి ప్రజలు తమ జేబుకు వైద్య చికిత్సలు తీసుకునే స్థోమత లేనప్పుడు ఆదుకునే పథకమే ముఖ్యమంత్రి సహాయ నిధి.

### - అప్రూవల్ పెండింగ్

హైదరాబాద్ మహానగరంలోని వివిధ కార్పొరేట్ , ప్రైవేట్ ఆస్పత్రిల్లో రోగులకు , బాధితులకు వెరిఫికేషన్ అప్రూవల్ పెండింగ్ అంటూ స్టేటస్ చూపించడం పట్ల రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు మిగిలి ఉన్న ఏకైక పథకం సీఎం రిలీఫ్ ఫండ్ అని , దీన్ని కూడా ఆమోదం చేయకుండా నిలిపివేస్తే తమకు డబ్బులు ఎప్పుడు వస్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే మరికొంత కాలం కాలయాపన చేస్తే , అత్యవసరమైన వైద్య చికిత్సలకు సరైన కాలంలో డబ్బు సాయం అందకుండా పోతుంది. ఫలితంగా వివిధ ఆస్పత్రుల్లో వైద్య చికిత్సలు అందక ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడుతుందని బాధితులు వాపోతున్నారు.

### - ముఖ్యమంత్రి, హెల్త్ మినిస్టర్ స్పందించాలి

ఆస్పత్రుల్లో విచారణ నిమిత్తం వెళ్లిన ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులు ఎందుకు పెండింగ్ ఉంటున్నాయి అర్థం కాక బాధితులు నానా యాతన పడుతున్నారు. అసలు ఎందుకు ఇంత సమయం పడుతుంది అని ఆందోళన చెందుతున్నారు. అసలే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు లబ్దిదారులకు చేరాలి అంటే కనీసం 6 నుంచి 7 నెలలు పడుతుందని వారు అంటున్నారు. వెరిఫికేషన్



పెండింగ్ కారణాలతో ఆస్పత్రులు మరింత సమయం తీసుకుంటే , సిఎం ఫండ్ మరింత సమయం తీసుకుంటుంది అని , ఇలా అయితే తమ పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంటుందని బాధితులు కంగారుపడుతున్నారు. ఇప్పటికైనా కార్పొరేట్ , ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం మార్గదర్శకంతో ఫ్రంట్ ఆఫీస్ సిబ్బంది సత్వరమే వెరిఫికేషన్ అప్రూవల్ ఇవ్వాలని పేషెంట్ బంధువులు కోరుతున్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ చొరవ తీసుకుని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీఫెల్ కాలనీలో ఘనంగా జరిగిన జన్మాష్టమి వేడుకలు



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) జన్మాష్టమి పర్వదిన సందర్భంగా సీఫెల్ కాలనీలో పలు కార్యక్రమాలు జరిగాయి. తొలుత పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం రాధా, కృష్ణ వేషధారణతో వచ్చిన బాలబాలికలు తాష్విక్, కృతిక, ఇషాన్వి, ఆశ్విక, మేఘన, సేజల్, వర్ధన్, ఆశిత, వేదికపై తిరుగుతూ కనువిందు చేసారు. అనంతరం సాయి వర్షిణి, మౌనిక, హర్ష ఆధ్వర్యంలో శాస్త్రీయ సంగీత కార్యక్రమం, సాన్వి రెడ్డి శాస్త్రీయ నృత్య కార్యక్రమం జరిగింది. చివరగా చిన్నారులందరు కలిసి ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని ముగించారు. ఈ వేడుకలో కాలనీ వాసులు ముఖ్యంగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

# ఆ ప్రభుత్వంలో గజగజ.. ఈ ప్రభుత్వంలో దడదడ

**- గత ప్రభుత్వంలో ఫైళ్లు కూడా పెట్టని అధికారులు**

**- ప్రస్తుత కాంగ్రెస్ సర్కారులో మంత్రుల సంతకాల్లేవ్**

**- చాకచక్యంగా తప్పించుకుంటున్న మంత్రులు**

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** తెలంగాణలో ప్రభుత్వం అయితే మారింది. కానీ పాలన మాత్రం ఏ మాత్రం మారలేదు. ప్రజలకు పనికి వచ్చే పనులు ఏ మాత్రం జరగడం లేదు. ప్రజా ప్రభుత్వం అంటే ప్రజలకు తోడు నీడగా ఉండాలి. కానీ అలంటివన్ని నోటి మాటకే పరిమితమయ్యాయి.

### - అప్పట్లో ఫైళ్లు పెట్టలేదు

గత బిఆర్ఎస్ సర్కారులో అధికారులు మంత్రుల పేషికి ఫైళ్లు పెట్టాలంటే చాలా భయపడేవారు. ప్రభుత్వానిదే నిర్ణయం అయినా ప్రభుత్వ అధినేతగా కేసీఆర్ ఉండటం , కుటుంబ పాలనలో భాగంగా మంత్రులుగా కేటీఆర్ , హరీష్ రావు ఉండటంతో అధికారమంతా ఫ్యామిలీ వద్దే ఉండిపోయింది. ఫలితంగా సంబంధిత అధికారులు మాత్రమే కాదు అన్ని శాఖల అధికారులు కూడా వీరికి తెలియకుండా ఫైళ్లు పెట్టేవాళ్లు కాదు. ఫలితంగా ప్రజల పనులు జరిగేటివి కాదు. ఈ మేరకు ప్రజా సమస్యలు అన్నీ ఇన్నీ కావు. దీని మూలానే గత ఎన్నికల్లో కెసిఆర్ సర్కారును చిత్తుగా ఓడించారు ప్రజలు.


### - ప్రజా ప్రభుత్వం జాడేది ?



గత సర్కారును ఇంటికి సాగనంపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకున్న ప్రజలకు మళ్లీ అదే పాలన అందుతోంది. ఇందుకు కారణం లేకపోలేదు. అధికారులు ఫైళ్లు పెట్టినప్పటికీ అవి ఆయా మంత్రుల ఆమోదం పొందాక నిరుపయోగంగా మారడం జనాలను తీవ్రంగా నిరాశ పరుస్తోంది. ఫలితంగా ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా పోతున్నాయి. ఎంతో కష్టపడి కోరుకున్న ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న తెలంగాణ ప్రజానీకం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇదే పాలన కొనసాగితే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయ్యే ముప్పు ఉంది. అదే జరిగితే మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం గెలవడం కష్టం అవుతుందని సర్వత్రా చర్చనీయాంశమవుతోంది.

# కృష్ణాష్టమి వేడుకలలో మెరిసిన బాలలు















హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)హిందూ పంచాంగం ప్రకారం ప్రతి ఏడాది శ్రావణ మాసం క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా భక్తులు జరుపుకుంటారు. స్కూల్లో , సొసైటీలో, అసోసియేషన్ లో చిన్ని కృష్ణయ్యలు రాధలు గోపికలు మెరిసిన బాలలు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నాగేష్



రామచంద్రాపురం (ప్రశ్న న్యూస్) రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో ఉన్న శ్రీ కృష్ణుని ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆహ్వానం మేరకు పటాన్‌చెరులోని శ్రీ రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఇస్నాపూర్ లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలకు కార్పొరేటర్ పుష్పనగేష్ హాజరయ్యారు.

# ఆర్టీసీ ఉత్తమ సేఫ్టీ డ్రైవర్ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్న మడిగల రవికుమార్



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉత్తమ డ్రైవర్ ఇన్స్పెక్టర్ అవార్డులను తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపో డ్రైవర్ ఇన్స్పెక్టర్ మాడిగెల రవికుమార్ కు హైదరాబాదులో అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ లో ప్రతి సంవత్సరం ఏలాంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లకు సూచనలు చేస్తూ, ప్రమాదాలను నివారించేందుకు ఇన్స్పెక్టర్లు డ్రైవర్లకు సూచనలు ఇస్తుంటారు. ఏలాంటి ప్రమాదం జరగకుండా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇన్స్పెక్టర్ల లకు ప్రగతి చక్ర అవార్డును నాగర్ కర్నూల్ డిపోకు చెందిన ఇన్స్పెక్టర్ రవికుమార్ తో పాటు మరో ఇద్దరికి ఈ అవార్డును అందజేస్తాము అని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ తెలిపారు.

# పేదల కొరకు ఇండ్లు నిర్మించారు పంపిణీ మరిచారు



**దర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా దర్పల్లి లో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో నిర్లక్ష్యం వదలండి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇందిరమ్మ ఇల్లు ఇలా ఉంటే అల్లుడు వస్తే ఏక్కడ ఉండాలి అని సభలో ఒక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి వాటిలో కొన్ని ఇల్లు నిర్మించి పూర్తయిన గాని గృహ ప్రవేశాలకు అర్హులైన ఎన్నిక చేయలేకపోయారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో నైనా డబుల్ బెడ్ రూమ్ లను లబ్ధిదారులకు పంపిణీ చేయకుంటే అక్రమణ జరుగుతుంది. సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ దర్పల్లి మండల కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాడం లో నిర్లక్ష్యం చేస్తున్నారు, నిర్మించి డబుల్ బెడ్ రూమ్ లను పేదలకు అందజేయాలని సి పి ఎల్ (ఎం ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ డిమాండ్ చేశారు. ధర్పల్లి లో ఇండ్లు లేని నిరుపేదలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ మాట్లాడుతు ప్రభుత్వం నిధులు వేచ్చించి నిర్మాణం పూర్తి అయి పంపిణీకి సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఏ పథకాలను కూడా సంపూర్ణంగా పూర్తి చేయలేదు అని అందులో ముఖ్యంగా డబుల్ బెడ్ రూము లను ప్రకటించి స్థలం కేటాయించి నిధులు కేటాయించి నిర్మించి కూడా పేదలకు అందించలేదన్నారు. దీనితో పేదల ఎన్నో ఎండ్ల నిర్మాణం కల ఎండమావిగా మారింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొని డబుల్ బెడ్ రూమ్ లను పేదలకు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహించార న్నారు. అందుకే ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారన్నారు. నివాసానికి ఉపయోగకరంగా ఉన్న డబ్బులు బెడ్ రూములను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో అర్హులకు వెంటనే పంపిణీ చేసి పేదవారి ఇంటికల నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లను పంపిణీ చేయకపోతే పేదలు ఆక్రమిస్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్,మండల నాయకులు ఆర్ దామోదర్, ఇ రమేష్, కె ఆశిష్, విలాస్, సులోచన, సత్యగంగు, నూర్ జహాన్, జమున, షహనాభేగం తదితరులు పాల్గొన్నారు.



# సీతంపేట గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించినారు

### మాజీ సర్పంచ్ పులిపాక నాగేష్



ముత్తారం మండలంలో గత 15 రోజుల నుండి విష జ్వరాలతో బాధపడుతున్నటువంటి సీతంపేట గ్రామ ప్రజలను దృష్టిలో పెట్టుకొని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మొన్న వచ్చినటువంటి పత్రిక ప్రకటనతో తక్షణమే స్పందించి జిల్లా ఆరోగ్యశాఖ ముత్తారం మండల ఆరోగ్యశాఖ వారికి ఎంపీడీవోకి సీతంపేటలో క్యాంపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినారు ఈరోజు ఉదయం 10 గంటల నుండి డాక్టర్ పర్యవేక్షణలో ఎంపీడీవో ఉండి రక్త పరీక్షలు చేయించి డాక్టర్ మందులు ఇవ్వడం జరిగినది ఇట్టి మెడికల్ క్యాంపులో విష జ్వరాల బారిన పడిన ప్రజలందరూ చదివినయోగం చేసుకొని మెడికల్ క్యాంపు నిర్వహించిన డాక్టర్. మహేందర్ రెడ్డి కి ,ఎంపిడిఓ కి మెడికల్ క్యాంపు నిర్వహించాలని ఆదేశించినటువంటి మా గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము ఒకటే రోజులో మంత్రి ఆదేశాల మేరకు మెడికల్ క్యాంపు నిర్వహించినటువంటి వైద్య ఆరోగ్యశాఖ వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము సర్పంచ్ సీతంపేట పులిపాక నాగేష్ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపినారు ఎనిమిది గంటలు వైద్య పరీక్షలో నిమగ్నమైనటువంటి కాంగ్రెస్ పార్టీ మా గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కొత్త రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయనైనది



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణ ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలుపుతూ ఈరోజు మా నాన్న జ్ఞాపకార్థం వారి పేరు మీద కొత్త రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రప్రథమంగా శిశు మందిర్ పాలకవర్గం కార్యదర్శి మాడిశెట్టి సురేందర్ గారి వినతి మేరకు శిశు మందిర్ లో వెంటిలేటర్స్ కొరకు 50 వేల రూపాయలు విరాలంగా ఇవ్వడం జరిగింది అలాగే శిశు మందిర్ పాలకవర్గానికి సూచన చేస్తూ భవిష్యత్తులో శిశుమందిర్ లో చదువుకునేపిల్లల సంఖ్య పెంచాలని ఉన్నత విద్య అంది%శీ%చాలని కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఉన్నతవిద్య అందివ్వాలనికోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా కొత్త సత్యనారాయణ విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి బొడ్డు వెంకటేష్ తూర్పాటి రాము గర్రెపల్లి వెంకన్న మాడిశెట్టి సురేందర్ నరేందర్ రెడ్డి రాజమౌళి గౌడ్ జనగాం రాజు కోరవేణి శ్రీనివాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభ కనబరిచిన విద్యార్థి గాజుల చైతన్యశ్రీ కి మున్నూరు కాపు అవార్డు



**సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్)** విద్యార్థులను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర మునూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టు ఆధ్వర్యంలో పదవ తరగతిలో మెరిట్ స్టూడెంట్స్ కు అవార్డ్స్ తో పాటు నగదు బహుమతి అందజేశారు. సికింద్రాబాద్ సీతాఫల్మండి కి చెందిన గాజుల చైతన్యశ్రీ పదవ తరగతిలో మెరిట్ మార్క్ సాధించినందుకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డ్ లో విద్యార్థినిని గాజుల చైతన్యశ్రీ కి గోల్డ్ మెడల్ తో పాటు చెక్కును అందజేశారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టి మున్నూరు కాపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపిన చైతన్య శ్రీ కుటుంబ సభ్యులు మున్నూరు చందు, లాయర్ సంగీత,గాజుల ఉదతేజ. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టు బోర్డు నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల విందుగా కూచిపూడి నృత్యాలు




అమీన్పూర్ (ప్రశ్న న్యూస్) 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సుమన్ ఆర్ట్ థియేటర్స్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వావిద్యాలయం ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.బీరంగూడలో




నాట్యాచార్యులు అంజయ్య గౌడ్ నిర్వహిస్తున్న శృతిలయ కూచిపూడి ఆర్ట్ అకాడమీకి చెందిన పలువురు కళాకారుల కూచిపూడి బృంద నృత్య ప్రదర్శన, కూచిపూడి ఏక నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.ఆద్యంతం కన్నుల పండుగగా సాగిన నృత్య ప్రదర్శనలు కూచిపూడి అభిమానుల కరతాళ ధ్వనులతో ఆడిటోరియం మారు మ్రోగింది.అనంతరం ఈవెంట్ మేనేజ్‌మెంటు వారు నాట్యాచార్యులు అంజయ్య గౌడును ఘనంగా సత్కరించి శిష్య బృందానికి ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికలు అందజేశారు.

# వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్‌చెరు (ప్రశ్న న్యూస్) శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో



ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# పాకిస్థాన్‌లోని శక్తిపీఠం
# హింగ్లాజ్ దేవీ ఆలయం

పురాణ గాథలు, ఆచారాల పరంగా లయకారకుడైన పరమ శివుడి అర్ధాంగి పార్వతిదేవిని ఆరాధించే ఆలయాలు ఉన్న మహిమాన్విత ప్రదేశాలను శక్తి పీఠాలుగా పేర్కొంటారు. అసలు శక్తి పీఠాలు ఎన్ని? మనదేశంలో చాలామందికి తెలిసిన శక్తి పీఠాలు 18. అయితే, 'ప్రాణేశ్వరీ ప్రాణధాత్రీ పంచాశత్పీఠరూపిణీ' అని లలితా సహస్రనామావళి 51శక్తి పీఠాలు ఉన్నట్లు చెబుతోంది. పురాణ గ్రంథాలను పరిశీలిస్తే, 108 శక్తి పీఠాలు ఉన్నట్లు తెలియజేస్తున్నాయి. కాళీ పురాణంలో 18 శక్తి పీఠాల గురించి చెబితే, దేవీ భాగవతంలో 66 శక్తి పీఠాలు ఉన్నట్లు చెప్పారు. శక్తి పీఠాలను అర్థం చేసుకోవడానికి పురాణ ప్రాతిపదిక కొంత



ఉపయోగపడితే, ఉపాసన పరమైన శాస్త్రం మరికొంత ఉంటుంది. యోగశాస్త్రంలోనూ, మంత్రశాస్త్రంలోనూ ఈ శక్తి పీఠాల ప్రస్తావనం ఉంది. చైతన్యానికి ఆవాసం మానవ దేహం. 51 శక్తులు మన శరీరంలో అంతర్లీనమై ఈ దేహాన్ని నడిపిస్తున్నాయని చెబుతారు. కళ్లు, చెవులు, పాదాలు, చేతులు ఇలా ప్రతిది ఒక శక్తికి ప్రతీక. అవన్నీ కలిసిన దేహమే శక్తి రూపం.

లంకాయాం శంకరీదేవీ, కామాక్షీ కాంచికాపురే
ప్రద్యుమ్నే శృంగళాదేవీ, చాముండీ క్రౌంచపట్టణే
అలంపురే జోగులాంబా, శ్రీశైలే భ్రమరాంబికా
కొల్హాపురే మహాలక్ష్మీ, మాహుర్యే ఏకవీరికా
ఉజ్జయిన్యాం మహాకాళీ, పీఠిక్యాం పురుహూతికా
ఓఢ్యాయాం గిరిజాదేవి, మాణిక్యా దక్షవాటికే
హరిక్షేత్రే కామరూపా, ప్రయాగే మాధవేశ్వరీ
జ్వాలాయాం వైష్ణవీదేవీ, గయా మాంగళ్యగౌరికా
వారాణస్యాం విశాలాక్షీ, కాష్మీరేషు సరస్వతీ
అష్టాదశ సుపీఠాని యోగినామపి దుర్లభమ్
సాయంకాలే పఠేన్నిత్యం, సర్వశతృవినాశనమ్
సర్వరోగహరం దివ్యం సర్వ సంపత్కరం శుభమ్



ఇలా దేశంలోని అష్టాదశ శక్తి పీఠాల గురించి మనకు ఈ శ్లోకం తెలియజేస్తుంది. అయితే, 51 శక్తి పీఠాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు అందులో తప్పకుండా ఉండే శక్తి పీఠం హింగ్లాజ్ దేవి. ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ రాష్ట్రంలో ఉందీ శక్తి పీఠం. పాకిస్థానీయులు ఈ ఆలయాన్ని నానీ మందిరంగా పిలుస్తారు.

**ఇది పురాణగాథ :** దక్ష ప్రజాపతి కుమార్తె సతీదేవి (దాక్షాయణి). కైలాస పర్వతంపై నిత్యం ధ్యానంలో ఉండే పరమశివుడిని చూసి మోహిస్తుంది. ఆ లయకారుడినే తన ప్రాణనాథుడిగా భావిస్తుంది. తండ్రి మాటను కాదని, దేవదేవుడిని వివాహమాడుతుంది. తన నిర్ణయానికి విరుద్ధంగా శివుడిని పరిణయమాడటం ఇష్టం లేని దక్షుడు కోపంతో బృహస్పతియాగాన్ని తలపెడతాడు. దేవతలందరినీ ఆహ్వానిస్తాడు కానీ, తన కుమార్తె సతీదేవి, అల్లుడు పరమేశ్వరుడిని మాత్రం పిలవడు. తండ్రి యాగానికి వెళ్తానని సతీదేవి బయలుదేరుతుంది. పిలుపు రాకుండా వెళ్లడం శ్రేయస్కరం కాదని, శివుడు వారించినా, 'పుట్టింటి వారు ప్రత్యేకంగా పిలవాలా ఏంటీ' అని ప్రమధగణాలను వెంటబెట్టుకుని యాగానికి వెళ్తుంది. అక్కడ అందరి ముందు శివుడిని దక్షుడు అవమానిస్తాడు. శివనింద సహించలేక సతీదేవి యోగాగ్నిలో భస్మమైపోతుంది. సతీదేవి మరణ వార్త విన్న శివుడు ఆగ్రహంతో ఊగిపోతాడు. ప్రమధ గణాలతో కలిసి శివ తాండవం చేస్తూ దక్షయగ్నాన్ని భగ్నం చేస్తాడు. కానీ, సతీ వియోగ దుఃఖంతో ఆమె మృత శరీరాన్ని అంటిపెట్టుకుని జగద్రక్షణ కార్యాన్ని మానేస్తాడు. దీంతో దేవతలు వెళ్లి, విష్ణుమూర్తికి మొరపెట్టుకుంటారు. దేవతల ప్రార్థన మన్నించిన శ్రీమహావిష్ణువు తన సుదర్శన చక్రంతో సతీదేవి దేహాన్ని ఖండాలుగా చేసి, శివుడి కర్తవ్యాన్ని గుర్తు చేస్తాడు. సతీదేవి శరీర భాగాలు పడిన ప్రదేశాలనే శక్తి పీఠాలుగా భక్తులకు, ముఖ్యంగా తంత్ర సాధకులకు ఆరాధన క్షేత్రాలు అయ్యాయి. వాటిలో శిరో భాగం(బ్రహ్మ రంధ్రం' హింగోళమనే ప్రదేశంలో పడింది. అదే ఇప్పుడు పాకిస్థాన్‌లో ఉన్న శక్తి పీఠం హింగ్లాజ్ దేవి ఆలయం. ప్రతి శక్తి పీఠంలోను దాక్షాయణీ మాత భైరవుని (శివుని) తోడుగా దర్శనమిస్తుంది. మరొక స్థల పురాణం ప్రకారం త్రేతాయుగంలో విచిత్రుడు అనే సూర్యవంశానికి చెందిన క్షత్రియ రాజుకు హింగోళుడు, సుందరుడు అనే కుమారులు పుడతారు. వీరు ప్రజలను, రుషులను పీడించి హింసిస్తుంటారు. ఆ రాకుమారుల బారి నుంచి తమను రక్షించవలసిందిగా ప్రజలు శివుడిని ప్రార్థిస్తారు. శివుని ఆజ్ఞానుసారం గణపతి సుందరుడిని సంహరిస్తాడు. దాంతో రెచ్చిపోయిన హింగోళుడు మరింత విజృంభించి ప్రజలను కష్టాలకు గురిచేస్తాడు. బెంబేలెత్తిన ప్రజలు పరాశక్తిని ఆశ్రయిస్తారు. శక్తి అతడిని వెంటాడుతూ ఈ గుహలలో తన త్రిశూలంతో సంహరిస్తుంది. చనిపోయే ముందు హింగోళునికి ఇచ్చిన వరం ప్రకారం ఆ ప్రాంతంలో కొలువై అతడి పేరుతో హింగుళాదేవిగా ప్రసిద్ధి చెందింది.

మరో ఇతిహాసం ప్రకారం పరశురాముడు క్షత్రియ సంహారం చేస్తున్నప్పుడు 12 మంది క్షత్రియులకు బ్రాహ్మణ వేషం వేసి పరశు రాముడి బారి నుంచి కాపాడతారు. ఆ క్షత్రియుల సంతతి తరువాతి కాలంలో బ్రహ్మ క్షత్రియులుగా పిలువబడుతున్నారు. ఈ బ్రహ్మక్షత్రియుల కులదేవత హింగుళాదేవి. మరో కథనం ప్రకారం దధీచి మహర్షి రత్నసేనుడు అనే సింధుదేశ రాజును పరశురాముడి బారి నుంచి రక్షించడానికి ఆశ్రయమిస్తాడు. దధీచి ఆశ్రమంలో లేని సమయం చూసి పరశురాముడు రత్నసేనుడిని సంహరిస్తాడు. రత్నసేనుడి కుమారులను




బ్రాహ్మణ వటువులుగా భావించి వదిలివేస్తాడు. వారిలో జయసేనుడు సింధు రాజ్యానికి వెళ్లి పరిపాలన కొనసాగించాడు. పరశురాముడు అతడిని మట్టుపెట్టడానికి వచ్చినప్పుడు దధీచి మహర్షి ప్రసాదించిన హింగుళా దేవీ మంత్ర ప్రభావంతో కాపాడబడతాడు. ఈ దేవి జయసేనుడిని కాపాడటమే కాక పరశురాముని క్షత్రియవధను నిలిపివేయమని ఆజ్ఞాపిస్తుంది.



ఇక రామాయణం ప్రకారం, రావణ వధ తర్వాత రాముడు బ్రహ్మ హత్యదోష నివారణ కోసం హింగ్లాజ్ దేవిని సందర్శించాడని చెబుతారు.

**ఎక్కడ ఉంది :** భారత స్వాతంత్ర్యానంతరం ముస్లిం మెజార్టీ ఉన్న ప్రాంతంగా పాకిస్థాన్ ప్రత్యేక దేశంగా ఆవిర్భవించింది. అయితే, వేదకాలం నుంచి ఆ ప్రాంతమంతా భారత దేశంలో అంతర్భాగం. అక్కడ కూడా వి ా ం ద ా వ ు త ం దే దీ వ్య వ హా న ం గా



వెలిగింది. ఎన్నో హిందూ ఆలయాలు అక్కడ ఉన్నాయి. అయితే, ఇప్పుడు ఆ దేశం మొత్తం జనాభాలో హిందూ జనాభా 1.5శాతం మాత్రమే. దేశ విభజన తర్వాత చాలా తక్కువ మంది మాత్రమే అక్కడ ఉండిపోయారు. అయినా, ఇప్పటికీ పలు హిందూ ఆలయాలు పాకిస్థాన్‌లో ఉన్నాయి. వాటిలో హింగ్లాజ్ దేవి ఆలయం ఒకటి. హింగ్లాజ్ దేవిని ముస్లింలు బీబీ నానీగా పిలుస్తారు. పలువురు ముస్లింలు హింగ్లాజ్ దేవిని పూజిస్తారు కూడా. పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ తూర్పు ప్రాంతానికి పశ్చిమ ప్రాంతానికి మధ్యలో హింగ్లాజ్ దేవి ఆలయం ఉంది. కరాచీ నుంచి 250కి.మీ. ప్రయాణించాల్సి ఉంటుంది. రోడ్డు మార్గం ద్వారానే ఆలయానికి చేరుకోవాలి.

**వసంత కాలంలో జాతర :** ఏటా ఏప్రిల్ మాసంలో నాలుగు రోజులపాటు ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో సాధువులు, హఠయోగులు హింగ్లాజ్ దేవిని కొలుస్తారు. అనేక మంది భక్తులు ఉత్సవాల సందర్భంగా ఈ దేవతను కొలిచి మొక్కు బడులు చెల్లించుకుంటారు. స్థానిక ముస్లింలు ఈ ఉత్సవాలను నానీకీ హజ్ అని పిలుస్తారు. హింగ్లాజ్ దేవి ఉత్సవాలు జరిగే సమయంలో భక్తులు పాదయాత్రగా వెళతారు. ఎందుకంటే ఎడారి ప్రాంతాన్ని తలపించే ఆ రహదారి గుండా వెళ్తే అక్కడ వీచే వేడి గాలులు శరీరాన్ని తాకి చేసిన పాపాలను పోగొడతాయని వారి నమ్మకం. అలా పవిత్రమైన దేహంతో అమ్మవారిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని భావిస్తారు. ఒకప్పుడు కేవలం కాలినడకన మాత్రమే అక్కడకు వెళ్లాల్సి వచ్చేది. ఆ తర్వాత ఒంటెలు, గాడిదలపై ప్రయాణించి ఆలయానికి చేరుకునేవారు. 2004 తర్వాత ప్రభుత్వం ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో వాహనాల్లో నేరుగా దేవి ఆలయానికి చేరుకోవచ్చు. అయితే, సంప్రదాయం పాటించే వారు ఇప్పటికీ హింగ్లాజ్ దేవి ఆలయానికి నడిచి వెళ్తారు. అలా ఆలయ సమీపానికి చేరుకున్న భక్తులు అక్కడ ప్రవహించే హింగ్లోజ్ నదిలో స్నానమాచరించి దేవిని దర్శించుకుంటారు. హింగ్లాజ్ దేవిని దర్శించుకున్న తర్వాత భక్తులు అక్కడి సమీపంలో ఉన్న చంద్రగప్, కందేవారీ అనే బురదతో కూడిన అగ్నిపర్వతంపైకి వెళ్తారు. ఆ బురదలో పూలు చల్లి, తమ వెంట తెచ్చుకున్న కొబ్బరి కాయలను అందులో ముంచుతారు. బురద అంటిన ఆ కొబ్బరి కాయలను ఇంటిలో పెట్టుకుంటే శుభాలు జరుగుతాయని మరికొందరి నమ్మకం. కొందరు ఆ బురదను శరీరానికి పూసుకుంటారు. మరి కొందరు ఆ బురదతో చిన్న ఇళ్లు కడతారు. అలా చేస్తే వారి సొంత ఇంటి కల నిజమవుతుందని విశ్వాసం. హింగ్లాజ్ దేవి ఆలయం చుట్టూ గణేశ్‌దేవ, కాళీ మాత, గురుఘోరక్ నాథ్ ధూని, బ్రహ్మకుధ్, తిర్‌కుంద్, గురు నానక్‌రావ్, రామ్‌జరోఖా బేతక్, అనిల్‌కుద్, చౌరాసీ పర్వతం, చంద్రగూప్, అఘోరి పూజ తదితర ఆలయాలు, ప్రార్థనా ప్రదేశాలు ఉన్నాయి.

**కర్తార్‌పూర్ కారిడార్‌లా..** సిక్కులకు కర్తార్‌పూర్ కారిడార్‌లా భారతదేశంలోని హిందువులు హింగ్లాజ్‌దేవిని దర్శించుకోవడానికి కారిడార్‌ను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. భాజపా మాజీ ఎంపీ తరుణ్ విజయ్ ఇదే విషయంపై ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. హింగ్లాజ్ దేవి ఆలయానికి కారిడార్‌ను ఏర్పాటు చేస్తే,






ఇరుదేశాలు పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. హింగ్లాజ్ దేవిని తమ కులదైవంగా భావించే వాళ్లు భారత్‌లో అనేకమంది ఉన్నారని, అలాంటి వాళ్లు ఆ దేవిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని ఆయన విన్నవించారు.

**గోపీచంద్ 'సాహసం' :**

ఒకప్పుడు హింగ్లాజ్‌దేవి ఆలయం గురించి తెలుగువారికి పెద్దగా తెలియదు. గోపీచంద్ కథానాయకుడిగా చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో వచ్చిన 'సాహసం' చిత్రం ఈ ఆలయ ఇతివృత్తంగా సాగుతుంది. ఓం హింగుళే పరమ హింగుళే అమృతరూపిణీ తనుశక్తి మనః శివే శ్రీ హింగుళాయ నమః స్వాహా

# రెడ్ వైన్ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ కూడా ఒప్పుకుంది



1రెడ్ వైన్ తాగడం వల్ల ఎన్నో అనారోగ్యాలను దూరం పెట్టవచ్చని శాస్త్రీయంగా నిరూపణ అయింది. రెడ్ వైన్ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ కూడా ఒప్పుకుంది రెడ్ వైన్లో ఆల్కహాల్ కలిపినదే కాదు, ఆల్కహాల్ కలపని రెడ్ వైన్ కూడా ఉంటుంది. ఆల్కహాల్ కలపని రెడ్ వైన్ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు జరుగుతుంది. ఈ విషయాన్ని సైన్స్ నిర్ధారించింది. అధ్యయనాల ప్రకారం స్త్రీలు, పురుషులు మితంగా రెడ్ వైన్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను దూరం పెట్టవచ్చు. ఈ పానీయంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడతాయి.

## మధుమేహుల కోసం

డయాబెటిస్ ఉన్నవారు రెడ్ వైన్ తాగవచ్చా లేదా అనే సందేహం వారిలో ఉంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం ఆల్కహాల్ లేని రెడ్ వైన్ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు ఎంతో మంచిది. రెడ్ వైన్ రక్తంలో చక్కెరను నియంత్రించడానికి సహాయపడుతుంది. రెడ్ వైన్ తాగాక 24 గంటల వరకు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంచగలుగుతుంది. అందుకే మితంగా డయాబెటిక్ రోగులు రెడ్ వైన్ తాగడం వల్ల మంచే జరుగుతుంది.

## జ్ఞాపక శక్తికి

రెడ్ వైన్లో పాలీఫెనాల్స్ ఉంటాయి. ముఖ్యంగా రెస్వరాట్రాల్ అనే పాలీఫెనాల్ అధికంగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సరిగా నిద్రపోకపోవడం వల్ల జ్ఞాపకశక్తి తగ్గే అవకాశం ఉంది. అలాంటి సమయంలో ఆ శక్తిని తగ్గకుండా కాపాడుతుంది రెడ్ వైన్. అభ్యాస సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

## క్యాన్సర్‌కు చెక్

రెడ్ వైన్ తాగడం వల్ల శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించవచ్చు. ముఖ్యంగా రొమ్ము, అన్నవాహిక క్యాన్సర్‌ను తగ్గించే సామర్థ్యం రెడ్ వైన్‌లో ఉన్నట్టు శాస్త్రీయంగా నిరూపణ అయింది.

## గుండె కోసం

రెడ్ వైన్‌లో ఉత్తమమైన పాలీఫెనాల్స్ ఉంటాయని ముందే చెప్పుకున్నాం. అవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడతాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచి కొలెస్ట్రాల్ ను బయటకు పంపేందుకు ప్రయత్నిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు రెడ్ వైన్ ఎంతో సహాయపడుతుంది.

## కళ్ళకు

రెడ్ వైన్‌లో ఉండే రెస్వరాట్రాల్ కంటి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వయసు సంబంధంగా వచ్చే చూపు క్షీణత, మధుమేహం వల్ల కలిగే డయాబెటిక్ రెటినోపతి వంటి కంటి సంబంధిత సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది.

## దంతాల ఆరోగ్యానికి

రెడ్ వైన్ తాగడం వల్ల నోటిలో హానికరమైన బ్యాక్టీరియా కూడా బయటికి పోతుంది. ఆ బాక్టీరియా నోట్లో ఉంటే దంత క్షయం, చిగుళ్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి రెడ్ వైన్ తాగడం వల్ల దంతాలు కూడా శుభ్రపడతాయి. ఆ ల్కహాల్ కలిపిన రెడ్ వైన్ తాగడం వల్ల ఇన్ని ప్రయోజనాలు కలిగే అ వ కా శ ం తక్కువ. కాబట్ట ి ఎ ా ఎ

ఆల్కహాలిక్ రెడ్ వైన్ ఎంచుకుని తాగడం ఉత్తమం.

**గమనిక:** పలు అధ్యయనాలు, పరిశోధనలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ అవగాహన కోసం ఇక్కడ యథావిధిగా అందించాం. ఈ సమాచారం వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఆరోగ్యానికి సంబంధించి.. ఎలాంటి సందేహాలున్నా మీరు తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. ఈ ఆర్టికల్‌లో పేర్కొన్న అంశాలకు 'ఏబీపీ దేశం', 'ఏబీపీ నెట్‌వర్క్' ఎటువంటి బాధ్యత వహించవని

# మెదడుకు హాని చేసే ఆహారాలు ఇవే

## - వీటికి దూరంగా ఉండండి



మెదడు శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో ఒకటి. నిద్ర, తిండి దగ్గర నుంచి ఎప్పుడు ఏం చేయాలనేది నిర్ణయించేది మెదడు. అన్ని వ్యవస్థలు బాగా పని చేయడంలో సహాయపడటమే కాకుండా గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి ఇతర అవయవాలు తమ విధులను చక్కగా నిర్వహించడంలో సహాయపడుతుంది. అందుకే మెదడు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. అందుకోసం పోషకాహారం తీసుకోవాలి. మనం తీసుకునే ఆరోగ్యకరమైన ఆహారాలు మెదడు ఆరోగ్యంపై అద్భుతమైన ప్రభావాన్ని చూపిస్తాయి. తాజా పండ్లు, కూరగాయలు, కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు మెదడు కణజాలాన్ని నిర్మించడంలో, వాపును తగ్గించడంలో సహాయపడతాయి. పోషకాహారం తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మెదడు చురుకుగా ఉంచే ఆహారం తీసుకోకపోతే డీమెన్షియా, అల్జీమర్స్, పార్కిన్సన్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 65 మిలియన్ల మందిపై చిత్త వైకల్యం ప్రభావం చూపే ప్రమాదముందని ఒక నివేదికలు వెల్లడించాయి. ఈ ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకుంటే మీ మెదడుని మీరే ప్రమాదంలోకి నెట్టుకున్న వాళ్ళవుతారు. అలాగే తరచూ ఈ పదార్థాలు తీసుకుంటే మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది.

## మెదడుకి ఉత్తమమైన ఆహారాలు

### బెర్రీలు

బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మెదడు శక్తిని పెంచుతాయి. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, బ్లాక్ బెర్రీస్ వంటి బెర్రీ పండ్లు సలాడ్, లేదా అల్పాహారం కోసం స్మూతీస్ లో తీసుకోవచ్చు. ముదురు రంగు పండ్లలో ఫ్లేవనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మంటని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు పనితీరుని వేగవంతం చేస్తాయి.

### గుడ్లు

ప్రోటీన్స్ కి గుడ్లు పవర్ హౌస్ లాంటివి. రుచికరంగా ఉండటంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కొలిన్, లూటిన్ వంటి పోషకాలతో నిండిన గుడ్లు మెదడు పనితీరుకి మద్దతునిస్తాయి. ఏకాగ్రత పెంచుకునేందుకు రోజుకొక గుడ్డు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

### కొవ్వు చేపలు

సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి మెదడు ఆలోచనా శక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అభిజ్ఞా క్షీణతని నెమ్మదించేలా చేస్తుంది. మెదడు వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కొవ్వు ఆమ్లాలు పొందటం కోసం ఆహారంలో చేపలు చేర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

### నట్స్

ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో ముందుండేవి నట్స్. రోజువారీ ఆహారంలో నట్స్ చేర్చుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. వాల్ నట్స్ మెదడుకి సూపర్ ఫుడ్. ఇతర గింజలలో లేని వివిధ రకాల పాలీఫెనొలిక్ సమ్మేళనాలు ఇందులో లభిస్తాయి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఇవి రెండు బలమైన యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలని కలిగి ఉంటాయి. వాల్ నట్స్ తినడం వల్ల మతిమరుపు, అభిజ్ఞా క్షీణత వంటి సమస్యల నుంచి బయటపడొచ్చు.

### చక్కెర

చక్కెర, సోడా, ఎనర్జీ డ్రింక్స్, పండ్ల రసాలు మెదడుకి మాత్రమే కాదు సాధారణ ఆరోగ్యానికి కూడా హాని చేస్తాయి. చక్కెర పానీయాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల మధుమేహం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. బరువు పెరుగుతారు. చక్కెర పానీయాలు అధికంగా తీసుకోవడం వల్ల అల్జీమర్స్, చిత్త వైకల్యం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### ప్రాసెస్ చేసిన ఆహారాలు

చిప్స్, స్వీట్లు, ఇన్స్టంట్ నూడుల్స్, సాస్, రెడీ మేడ్ మీల్స్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలు మొత్తం ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. వీటిలో కెలరీలు ఎక్కువగా ఉంటాయి. పోషకాలు తక్కువ. మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

### మద్యం

ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లు మెదడు పనితీరుకి ఆటంకం కలిగిస్తాయి. దీర్ఘకాలికంగా మద్యపానం చేయడం వల్ల జీవక్రియలో మార్పులు సంభవిస్తాయి. మెదడుని దెబ్బతీస్తుంది.

# పది నిమిషాల్లోనే నోరూరించే చాకోచిప్ కుకీస్

నచ్చిన వంటలు చేసుకుని తినడంలో వచ్చే కిక్కే వేరు. ఇక ప్రస్తుతం లాక్‌డౌన్‌లో ఇంట్లో బోరింగ్ ఫీల్ అవుతున్నవారు రకరకాల వంటలతో బిజీగా గడుపుతున్నారు. సాధారణ ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు లాక్‌డౌన్‌లో గరిటె తిప్పడంపై శ్రద్ధ పెడుతున్నారు. వంటలు, స్నాక్స్, సలాడ్స్ ఇలా ఎన్నో రకాల రుచికరమైన వాటిని చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. అయితే ఎప్పుడూ ఒకే విధమైన వంటకాలు చేయడం నచ్చలేని వాళ్లు కొత్తగా ఏదైనా తయారు చేయాలనుకుంటారు. అలాంటి వారు ఓ సారి చాకోచిప్ కుకీలను తయారు చేసి చూడండి. ఇది తెలిసిన వంటకమే అయినా తక్కువ పదార్థాలతో, చాలా తొందరగా చేయడం తెలిస్తే ఇక ఎప్పుడు దీనిని వదలరు. ఈ రకమైన బిస్కెట్లు తయారు చేయడానికి కేవలం పది నిమిషాలే సరిపోతుంది. అలాగే దీనికి ఓవెన్, ఎగ్స్ కూడా అవసరం లేదు. కావున శాఖాహార ప్రియులు కూడా లాగించేయవచ్చు. చిన్న వాళ్ల నుంచి ముసలి వాళ్ల వరకు అందరికి ఈ చాకోచిప్ కుకీలు నచ్చుతాయి. బయట భాగంలో క్రంచీగా, లోపల మృదువుగా ఉంటాయి. దీని తయారీకి మీకు కావలిసిందల్లా కేవలం మూడు పదార్థాలు. మరి అవేంటో తెలుసుకుందాం.

**దీనికి కావాల్సిన పదార్థాలు** 2 టేబుల్ స్పూన్లు - చాకో చిప్స్ 100 గ్రా - వెన్న 1/2 కప్పు - పొడి చేసిన చక్కెర 1 కప్పు - మైదా పిండి

**చాకోచిప్ కుకీలు ఎలా తయారు చేయాలో చుద్దాం..**

ముందుగా ఒక గాజు గిన్నె తీసుకొని అందులో 100 గ్రాముల వెన్న వేసి మెత్తటి మిశ్రమంలా అయ్యే వరకు గిలకొట్టండి. అందులో అర కప్పు పొడిగా చేసిన చక్కెర కలపండి. దీనిని మెత్తగా కలపాలి. తరువాత ఇందులో ఒకటి పావు మైదా పిండిని జోడించండి. రుచికి సరిపడా ఉప్పు వేసి మరీ మెత్తగా, మరీ గట్టిగా కాకుండా మామూలుగా ఉండే పిండి ముద్దలా తయారు చేసుకోవాలి. 2 టేబుల్ స్పూన్ల చోకో-చిప్ కుకీలను వేసి పూర్తిగా కలపాలి. నాన్-స్టిక్ పాన్ తీసుకోని ఆయిల్ వేసి దానిపై వెన్న కాగితాన్ని ఉంచి మరోసారి నూనెతో తడపాలి. చేతులోకి కొద్దిగా పిండి ముద్దను తీసుకొని చిన్న బంతి లాగా చేసి అరచేతులతో దాన్ని కొంచెం వెడల్పు చేయాలి. పాన్‌లో సరిపోయేంతలా చిన్నగా చేసుకుని ప్రతి పిండి ముద్దకు మధ్యలో సరైన గ్యాప్ ఉంచాలి.ఇప్పుడు కుకీలకు కొద్దిగా చోకో-చిప్స్ జోడించండి. మీకు కావాలంటే కొంచెం ఎక్కువ వేసుకోండి. పాన్‌పై మూత పెట్టి తక్కువ మంటతో 10 నిమిషాల పాటు వేడి చేయండి. స్టవ్ కట్టేసి,గా పాన్‌పై మూత తీసి కుకీలు పూర్తిగా చల్లబడేదాకా ఆగండి. అంతే నోరూరించే టేస్టీ, క్రంచీ కుకీలు రెడీ. ఇంకేందుకు ఆలస్యం టెస్ట్ చేయండి.



# బరువు తగ్గే ప్లాన్ వేసుకుంటున్నారా? జాగ్రత్త, ఈ అపోహలు నమ్మొద్దు

**సోషల్ మీడియాలో టిప్స్ చూసి బరువు తగ్గే డైట్ ఫాలో అవుతున్నారా? అలా చేస్తే ప్రమాదంలో పడిపోతారు**

ఏ విషయం తెలుసుకోవాలనుకున్నా ఎక్కువ మంది ఫాలో అయ్యేది సోషల్ మీడియానే. ఇంటర్నెట్ అందుబాటులో ఉండటం వల్ల ప్రతిదీ సోషల్ మీడియాలో చూసి ఫాలో అయిపోతున్నారు. బరువు తగ్గాలనుకున్న వాళ్ళు కూడా ఇంటర్నెట్ లోనే మార్గాలు వెతుక్కుంటున్నారు. అయితే అవి కొంతమందికి ఉపయోగంగా ఉన్న మరికొంతమందికి మాత్రం తీవ్ర హాని కలిగిస్తాయి. ఎందుకంటే ప్రతీ ఒక్కరి శరీర విధానం ఒక్కోలా ఉంటుంది. వైద్యులు, పోషకాహార నిపుణులు, డైటీషియన్ల సలహా లేకుండా బరువు తగ్గడం కోసం డైట్ ఫాలో అయితే చిక్కుల్లో పడతారు. అందుకే ఏది నిజం, ఏది అపోహ అనే విషయం మీద స్పష్టమైన అవగాహన ఉండాలి. నిజానికి చాలా మంది తక్కువ కార్బ్ ఆహారం తీసుకుంటే బరువు తగ్గుతారని అనుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ఫాలో అవుతున్న డైట్ కీటో. ఇది కూడ సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి వచ్చింది. అయితే తక్కువ కార్బ్ ఆహారాలు తినడం అనేది అందరికీ సరిపోదు. కొంతమందికి తక్కువ కార్బ్ ఆహారం దీర్ఘకాలంలో శరీరానికి శాశ్వత నష్టాన్ని కలిగించవచ్చు. అందుకే ధాన్యాలు, బీన్స్, చిక్కుళ్ళు, పాల ఉత్పత్తులు, మాంసం, పండ్లు, కూరగాయలు వంటి అన్ని ఆహార సమూహాలతో కూడిన ఆహారాన్ని తినాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తారు. వాస్తవం: బరువు తగ్గాలని అనుకున్నపుడు ఎక్కువ మంది చేసే పని కొన్ని ఆహారాలు తీసుకోకూడదని లిస్ట్ ప్రిపేర్ చేసుకుంటారు. అంతే కాదు డైట్ ఫాలో అవుతున్నప్పుడు శక్తి కోసం కాఫీ తాగమని సలహా ఇస్తారు. కాఫీ అనేది మెదడుకి మరింత చురుకుదనం కలిగించే ఒక పానీయం మాత్రమే. ఇది శరీరానికి ఎటువంటి పోషణ, శక్తి అందించదు. పైగా అతిగా కెఫీన్ తీసుకోవడం వల్ల శరీరానికి ఇతర అనారోగ్య సమస్యలు తీసుకొచ్చి పెడుతుంది. కెఫీన్ తీసుకోవడం వ్యసనంగా మారిపోతుంది. దీని వల్ల నిద్రలేమి పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. వాస్తవం: డిటాక్స్ వల్ల కాసేపు రిఫ్రెష్ గా ఉంటారు కానీ శరీరంలోని ద్రవాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల డీహైడ్రేట్ కి గురి కావడం, మలబద్ధకం వంటి సమస్యలకు దారి తీస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జీవక్రియ, కార్డియో వాస్కులర్ సమస్యలను క్లెన్సింగ్ లేదా డిటాక్స్ డైట్ పాటించడం వల్ల తగ్గించగలదని ఎటువంటి ఆధారాలు లేవు. వాస్తవం: కొన్ని మందుల కంపెనీలు తమ మార్కెట్ ను పెంచుకోవడం కోసం అలా చెప్తారు కానీ సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారనేది పూర్తిగా అవాస్తవం అని నిపుణులు అంటున్నారు. సప్లిమెంట్స్ తీసుకుంటే బరువు అదుపులో ఉంటుందనేది చాలా అరుదుగా జరుగుతుంది. అందుకే బరువు తగ్గాలని అనుకున్నప్పుడు చేయాల్సిన మొదటి ఎ ని వైద్యులను కలిసి సరైన డైట్ ఫాలో అవడం. సమతుల ఆహారం తీసుకుంటే తగినంత శారీరక శ్రమ కూడా ఉండటం చాలా ముఖ్యం. అప్పుడే అనుకున్న విధంగా బరువు తగ్గాలనే లక్ష్యాన్ని చేరుకోగలుగుతారు.



# పెరుగు కంటే మజ్జిగ తీసుకోవడం మంచిదా? ఆయుర్వేద శాస్త్రం ఏం చెబుతోంది?

**పెరుగు తింటే ఎన్నో లాభాలు ఉన్నాయి. కానీ ఈ సమస్యలు ఉన్న వాళ్ళు పెరుగు తినకపోవడమే ఉత్తమం.**

పాలు, పెరుగు లేకుండా అసలు ఉండలేరు కొంతమంది. పాల నుంచి పెరుగు దాని నుంచి మజ్జిగ వచ్చినప్పటికీ మూడింటి మధ్య తేడాలు చాలా ఉన్నాయి. అవి అందించే పోషకాలు కూడా భిన్నంగా ఉంటాయి. కానీ చాలా మంది మాత్రం పెరుగు కంటే మజ్జిగ తీసుకోమని సూచించడానికి కారణం ఏంటి అంటే.. ఈ మూడు శరీరంలో ప్రతి స్పందించే విధానంలోని మార్పులే అందుకు కారణమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఇది వేడిని తాకినప్పుడు పులియబెడుతుంది. అది కడుపులోకి వచ్చినపుడు కూడా పొట్టలోని వేడి ఆమ్లాలు కారణంగా పులియబెట్టడం జరుగుతుంది. దాని వల్ల పేగులు వేడెక్కుతాయి. కానీ పెరుగు నుంచి వచ్చిన మజ్జిగ మాత్రం శరీరాన్ని చల్లబరుస్తుందని అంటారు. మజ్జిగ అన్ని రకాల శరీరాలకు, సీజన్లకు అనుకూలంగా ఉంటుంది. అందుకే పెరుగు కంటే మజ్జిగ చాలా ఆరోగ్యకరమైనదని స్పష్టం చేశారు. పెరుగు కొవ్వు, బలాన్ని పెంచుతాయి. వాత అసమతుల్యతను తగ్గించడంలో సహాయపడుతుంది. పెరుగుని అందరూ తినలేరు. ఊబకాయం, కఫ రుగ్మతలు, రక్తస్రావం, వాపు, రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్న వాళ్ళు పెరుగుకి దూరంగా ఉండాలి. అంతే కాదు రాత్రిపూట పెరుగు తినకూడదని ఆయుర్వేద శాస్త్రం నొక్కి చెప్తుంది. ఎందుకంటే ఇది జలుబు, దగ్గు, సైనస్ లు ప్రేరేపిస్తుంది. ఒకవేళ రాత్రిపూట పెరుగు తినకుండా ఉండలేరని అనుకుంటే అందులో చిటికెడు మిరియాలు లేదా మెంతులు వేసుకుని తినడం అలవాటు చేసుకోవాలి. పెరుగుని వేడి చేయకూడదు. అందులోనీ మంచి బ్యాక్టీరియా నాశనం అవుతుంది. కొంతమంది పెరుగుని వేడి చేసి మజ్జిగ చారు వంటివి తయారు చేస్తారు. అయితే అది తరచూ తింటున్న వారి శరీరం మాత్రమే తట్టుకోగలదు. చర్మ రుగ్మతలు, పిత్త అసమతుల్యత, తలనొప్పి, నిద్రలేమి, జీర్ణ సమస్యలు ఉన్న వాళ్ళు పెరుగు తినకపోవడం మంచిది. అయితే పెరుగుకి బదులు దాని నుంచి వచ్చే మజ్జిగ ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, పింక్ సాల్ట్, కొత్తిమీర వేసి తాగితే రుచి అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వ్యాధులను నయం చేస్తుంది.

జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. సులభంగా జీర్ణమవుతుంది. వాపు, జీర్ణ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు ఆకలి లేకపోవడం, రక్తహీనత సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. చలికాలంలో అయితే అజీర్ణం సమస్య రాకుండా నివారిస్తుంది. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల జీర్ణం కావడం సులభం. ఆకలిని ప్రేరేపించడానికి సహాయపడుతుంది. అదే పెరుగు తీసుకుంటే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. మలబద్ధకం, గ్యాస్ట్రిక్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ వంటి జీర్ణ సమస్యలు ఉంటే మజ్జిగ చక్కని ఎంపిక బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. బరువు పెరగాలంటే పెరుగు తగ్గాలంటే మజ్జిగ ఎంచుకోవాలి. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల శరీరానికి చల్లదనం ఇస్తుంది. వేడికి దూరంగా ఉంచుతుంది.



ప్రజాప్రశ్న



## హైడ్రా కూల్చివేతలతో సొంత ఎమ్మెల్యేల్లో అసంతృప్తి.?

నిర్మాణాలన్నీ రాజకీయ నేతలు వారి అనుచరులు బినామీల నిర్వాకాలే. ఆ పార్టీ.ఈ పార్టీ అనే తేడా ఉండదు. అందరిదీ అదే పని. అందుకే ఇప్పుడు అలాంటి కట్టడాలను కూలగొడితే ఖచ్చితంగా పొలిటికల్ ఎఫెక్ట్ వస్తుంది. అది ఇప్పుడు ప్రాథమిక స్థాయిలో తెలంగాణ సర్కార్ పై కనిపిస్తోంది.

### దానం నాగేందర్ బహిరంగ వ్యతిరేకత

దానం నాగేందర్ హైడ్రా కూల్చివేతలపై బహిరంగ వ్యతిరేకత వ్యక్తం చేశారు. నిజానికి ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యే. కానీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన అసంతృప్తితో రేవంత్ రెడ్డికి పెద్దగా నష్టం జరిగేమీ ఉండదని అన్నుకుంటున్నారు. కానీ హైదరాబాద్‌కు సంబంధం లేకపోయినా అనేక మంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు వారి బంధువుల వ్యాపారాలు హైదరాబాద్‌లోనే ఉంటాయి. అవి కూడా ఎక్కువ భూమితోనే ముడిపడి ఉంటాయి. హైడ్రా కూల్చివేతల పరంగా చూస్తే కాంగ్రెస్ నేతల ఫామ్ హౌస్‌లు ఇతర వాటిపై విరుచుకుపడక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. లేకపోతే రేవంత్ చిత్తశుద్ధిపై ప్రజలకు అనుమానాలొస్తాయి. కాంగ్రెస్ పార్టీ నేతల ఆస్తుల జోలికి వెళ్తే వారికి కోపం వస్తుంది. చాలా మంది సైలెంట్ గా ఉన్నారు కానీ కూల్చివేతలపై వ్యతిరేకంగా ఉన్నారు.

### తీవ్రంగా వ్యతిరేకిస్తున్న మజ్లిస్

మరో వైపు మిత్రపక్షంగా ఉన్న మజ్లిస్ కూల్చివేతలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తోంది. హైడ్రా కూల్చివేతలు ప్రారంభించిన మొదట్లో మజ్లిస్ ఎమ్మెల్యే ఆక్రమణలను తొలగించారు. తాజాగా బండ్లగూడ చెరువులో ఫాతిమా ఓవైసీ కాలేజీ కట్టిన వైనం సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీన్ని ఎప్పుడు కూలుస్తారంటూ ప్రశ్నించడం ప్రారంభించారు. అందుకే ఓవైసీ హైదరాబాద్ లో నెక్లెస్ రోడ్ కూడా ఎఫ్‌టీఎల్‌లో కట్టారని కూల్చేస్తారా అని ఆరోపించారు తమకు నష్టం జరుగుతుందనుకుంటే మజ్లిస్ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వానికి మద్దతుగా ఉండదు.

### ప్రజా మద్దతు ఉంటుందని రేవంత్ నమ్మకం

అయితే ప్రజల మద్దతు ఉంటే. ఈ అంశంపై ఎమ్మెల్యేలు వ్యతిరేకంగా ఉన్నా గీత దాటి పోరన్న నమ్మకంతోనే హైడ్రాకు సూపర్ పవర్స్ ఇచ్చి ముఖ్యమంత్రి కబ్జాదారులపై ఎటాక్ చేస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. హైడ్రాకు ఇప్పటికిప్పుడు ప్రజల మద్దతు పెరుగుతోంది. చెరువుల్ని కాపాడాలని చాలా కాలనీల్లో ప్రదర్శలు నిర్వహిస్తున్నారు. రేవంత్ నమ్మకం నిలబడుతుందా ఎమ్మెల్యేలంతా వ్యతిరేకమై ఆయన సీటు కిందకు నీళ్లు తెస్తారా అన్నది వేచి చూడాల్సిందే.

## ఎల్ఆర్ఎస్ ఒక్క రూపాయి కట్టొద్దు

వరకు ఉన్న అధికార యంత్రాంగం మీద తీవ్ర ఒత్తిడి చేస్తోందని మండిపడ్డారు. పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు రోజుకు 3, 4 సార్లు ఫోన్లు చేస్తూ ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించకుంటే లేఅవుట్లు రద్దు చేస్తామంటూ అధికారులు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. డిమాండ్ నోటీసులు ఇస్తూ అధికారులకు టార్గెట్‌లు పెట్టి మరీ మొత్తం రూ.15వేల కోట్లు వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం అంటే ప్రజల రక్తమాంసాలను పీల్చడమేనని విమర్శించారు. ఈ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నపుడు ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అన్న కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ప్రజల దగ్గర నుంచి ఎందుకు డబ్బులు వసూలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు ఫ్రీ ఫ్రీ ఫ్రీ అని హామీలు ఇచ్చి ఇప్పుడు ఫీజు ఫీజు ఫీజు అంటున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రేవంత్ రెడ్డి సహా ఇప్పుడు మంత్రులుగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క ఎల్ఆర్ఎస్‌కు డబ్బులు వసూలు చేయవద్దని మీడియా ముందు చెప్పారని మరి ఇప్పుడు ఎందుకు తీసుకుంటున్నారని హరీష్ రావు ప్రశ్నించారు. ఇక మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అయితే ఏకంగా హైకోర్టుకు వెళ్లి పిల్ దాఖలు చేశారని గుర్తు చేశారు. ఎల్ఆర్ఎస్ ఛార్జీల భారంతో 25.44 లక్షల మంది దరఖాస్తుదారుల కుటుంబాల ఆవేదన కనిపించడం లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్న హరీష్ రావు ఇచ్చిన మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టుగా ఏ ఒక్కరూ ఒక్క రూపాయి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయించే బాధ్యత బీఆర్ఎస్ తీసుకుంటుందని ఈ సందర్భంగా హరీష్ రావు స్పష్టం చేశారు.

## జగన్ చేయనిది చేసి చూపిస్తున్న చంద్రబాబు

పరదాలు కట్టడం లేదు. ట్రాఫిక్ ఆంక్షలు లేవు. ప్రజలకు నిర్బంధాలులేవు. చివరకు వామపక్షాల నేతల హౌస్ అరెస్టులు కూడా లేవు. సాఫీగా ప్రయాణాన్ని సాగిస్తున్నారు చంద్రబాబు. ప్రజల్లో ఒక రకమైన చర్చకు కారణమవుతోంది ఈ పరిస్థితి. గతానికి భిన్నంగా పాలన సాగుతుండడంతో తటస్టులు ఆహ్వానిస్తున్నారు. అదే సమయంలో పార్టీ శ్రేణులకు సైతం సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం 6 తర్వాత అధికారులతో సమీక్షలు వద్దని కూడా సూచించారు. పబ్లిక్ ప్లేసుల్లో బహిరంగ మీటింగులు వద్దని కూడా ఆదేశాలు ఇచ్చారు.

### పింఛన్ల పంపిణీకి స్వయంగా హాజరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ మొత్తాన్ని నాలుగు వేల రూపాయలకు పెంచింది. వాలంటీర్ల ద్వారా కాకుండా ప్రభుత్వ సిబ్బందితోనే అందిస్తోంది. జూలై, ఆగస్టు నెలల్లో విజయవంతంగా పింఛన్ల పంపిణీని పూర్తి చేసింది. చంద్రబాబు స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించారు. వారితో మమేకమయ్యే ప్రయత్నం చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కూడా సీఎం చంద్రబాబును సాదరంగా ఆహ్వానించారు.

### గతానికి భిన్నంగా

అటు చంద్రబాబులో సైతం స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. జిల్లాల పర్యటనకు వెళ్ళినప్పుడు ప్రజల నుంచి వస్తున్న వినతులను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. గుడివాడలో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించారు చంద్రబాబు. ఓ ఆటో డ్రైవర్ తన సమస్యను చెప్పుకున్నాడు. గతంలో టిడిపి ప్రభుత్వమే తనకు కార్పొరేషన్ ద్వారా ఆటో అందించిన విషయాన్ని గుర్తు చేశాడు. ఎలక్ట్రికల్ ఆటో ఇస్తే తన జీవనం మరింత మెరుగుపడుతుందని చెప్పడంతో అక్కడికక్కడే మంజూరు చేయించారు. ఓ బాధితుడు తనకు ఎలక్ట్రికల్ స్కూటీ కావాలని చంద్రబాబును అడిగితే వెనువెంటనే సమకూర్చారు. గతంలో చంద్రబాబు ఈ విషయంలో ఆశించిన స్థాయిలో స్పందించేవారు కాదు. కానీ ఇప్పుడు సత్వర పరిష్కారానికి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు.

### వెనువెంటనే స్పందన

గతంలో జగన్ పై ఒక అపవాదు ఉండేది. ఎటువంటి ఘటనలకైనా స్పందించే వారు కాదని ప్రతిపక్షాలు విమర్శించేవి. పంటలకు నష్టం వాటిల్లినప్పుడు కూడా ఏరియల్ సర్వే కి పరిమితం అయ్యేవారు. కానీ చంద్రబాబు అలా కాదు. వెనువెంటనే రంగంలోకి దిగుతున్నారు. అచ్యుతాపురం ఫార్మా ఘటనపై వెంటనే స్పందించారు. సత్వర చర్యలకు ఉపక్రమించారు. బాధితులను పరామర్శించి పరిహారం ప్రకటించారు. అటు పార్టీ శేణులతో మమేకమవుతున్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ప్రజా దర్బార్ ఏర్పాటు చేశారు. ఇలా ఎలా చూసుకున్నా బాధ్యతలు స్వీకరించిన ఆ క్షణం నుంచి రంగంలోకి దిగారు చంద్రబాబు.

## త్వరలో 35 వేల ఉద్యోగాల భర్తీ

ఏడాది నుంచి 20 వేల మందికి శిక్షణ ఇస్తామని చెప్పారు. అలాగే, యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్శిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు అత్యధికంగా పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

'రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం వర్శిటీలను నిర్వీర్యం చేసింది. 10, 15 రోజుల్లో అన్ని వర్శిటీలకు నూతన వైస్ ఛాన్సలర్లను నియమిస్తాం. వర్శిటీల్లోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం. కొందరు ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.
నిరసనలు, ధర్నాలు సమస్యలకు పరిష్కారం కాదు. విద్య, ఉద్యోగ కల్పన, రైతు సంక్షేమం మా ప్రభుత్వ ప్రాధాన్యత. నిరుద్యోగుల చూపు లక్ష్యం వైపు ఉండాలి.' అని సీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం పాల్గొన్నారు. కాగా, రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి సింగరేణి కాలరీస్ నిధులు సమకూరుస్తోంది.

### జిల్లాల వారీగా..

సీఎం రేవంత్ రెడ్డి మొత్తం 135 మంది

లబ్ధిదారులకు చెక్కులు అందించగా.. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 14 మంది అభ్యర్థులకు, వరంగల్ అర్బన్ నుంచి 12, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి 11, నల్గొండ జిల్లా నుంచి 10, ఖమ్మంలో 9, కరీంనగర్ నుంచి 8 మంది సివిల్స్ ప్రిలిమ్స్ క్వాలిఫై కాగా వారికి ఆర్థిక సాయం అందించారు. అలాగే, కుమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మెదక్, నారాయణపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల నుంచి ఒక్కొక్కరు సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించారు.

## తిరుపతి టీడీఆర్ అక్రమాలు తేలుస్తాం

వ్యవహారంలోనే గత వైసీపీ ప్రభుత్వం హయాంలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయని మంత్రి నారాయణ గుర్తు చేశారు. ఇదే విషయంపై మాకు అనేక అనుమానాలు ఉన్నాయని, ఈ వ్యవహారం మొత్తం బయటకు లాగడానికి ఇప్పటికే ఏసీబీ విచారణ ఆదేశించామని మంత్రి నారాయణ గుర్తు చేశారు తిరుపతి నగరపాలక సంస్థలో టీడీఆర్ బాండ్ల పంపిణీ విషయంలో వేలాది కోట్ల రూపాయలు గోల్ మాల్ జరిగిందని ఇప్పటికే అనేకమంది ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదులు పరిశీలించిన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం ఏసీబీ విచారణకు అనుమతి ఇచ్చిందని మంత్రి నారాయణ మీడియాకు చెప్పారు. తిరుపతి నగరం అభివృద్ధిని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు దోచుకున్న వ్యక్తులు ఎవరైనా సరే మా ప్రభుత్వం వారిని వదిలిపెట్టదని, చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ హెచ్చరించారు. సెప్టెంబర్ చివరివారంలోపు తిరుపతి టీడీఆర్ కుంభకోణం కేసు దర్యాప్తు ఓ కొలిక్కి వస్తుందని, ఇప్పటికే ఏసీబీ అధికారులు విచారణ ముమ్మరం చేశారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా భారీ అవినీతి అక్రమాలు జరిగాయని మంత్రి నారాయణ ఆరోపించారు ఇతర శాఖల్లో పనిచేసే ఉద్యోగులను తిరుపతి నగరం పాలక సంస్థలు,రాష్ట్రంలోని అనేక మున్సిపాలిటీలలోకి డిప్యూటేషన్ పై తీసుకు వచ్చి ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా వారికి బాధ్యతలు అప్పగించారని, అలా వచ్చిన ఉద్యోగులు భారీ అవినీతికి, అక్రమాలకు పాల్పడ్డారని మంత్రి నారాయణ ఆరోపించారు. వచ్చే ఆరు నెలల్లో ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖలో పూర్తి స్థాయిలో మార్పులు చేస్తామని, అన్ని సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి నారాయణ ప్రజలకు హామీ ఇచ్చారు.

## రేవంత్‌కు జైలు ముప్పు

కర్ణాటక సీఎం సిద్దరామయ్యను విచారణ చేయవచ్చని ఆ రాష్ట్ర గవర్నర్ చెప్పారన్నారు. గవర్నర్ కేంద్రానికి రాష్ట్రానికి మధ్య ఒక బ్రోకర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ మోడీని మార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. బ్యాంకులకు అప్పులు ఎగ్గొట్టిన వాళ్ళలో ఒక్క విజయ్ మాల్య తప్ప మిగితా అందరూ గుజరాత్ వల్లే అని తెలిపారు. ప్రధాని మోడీ దయాదాక్షణ్యాల వల్ల అదానీ పెరిగారన్నారు. ఆయన సొంతంగా ఎదగలేదన్నారు. సెబీ కూడా అదానీకి దాసోహం అయ్యిందన్నారు.

## పోలీసులకు హైదరాబాద్ సీపీ వార్నింగ్

సీపీ పౌరులకు వార్నింగ్ ఇచ్చారు. బోయినపల్లిలో తాజాగా రూ.8.5 కోట్ల విలువ చేసే 8.5 కిలోల మత్తు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నగరంలో పెద్ద మొత్తంలో తరలిస్తున్న ఎంఫిటమిన్ అనే డ్రగ్స్ ను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ డ్రగ్స్ ను ఇంజక్షన్లు, లిక్విడ్ గాను వివిధ రూపాల్లో తీసుకొంటున్నారని ఈ డ్రగ్ ను అమ్మాయిలకు కూల్ డ్రింక్స్ లో కలిపి ఇస్తున్నారని సీపీ చెప్పారు. అంతేకాక, సీపీ శ్రీనివాస్ రెడ్డి యువతకు వార్నింగ్ ఇచ్చారు. నగర యువత డ్రగ్స్ బారిన పడొద్దని ఈ కేసులో పట్టుబడితే కఠిన చర్యలు తప్పబోవని హెచ్చరించారు. కారకులపై ఉక్కుపాదం తప్పదని సీపీ శ్రీనివాస్ అన్నారు. పార్టీలకు వెళ్లే యువత జాగ్రత్తగా ఉండాలని.. తెలిసో, తెలియకో ఎవరైనా డ్రగ్స్ ను తెలియకుండా అంటగట్టే ప్రయత్నం చేస్తుంటారని అన్నారు. కూల్ డ్రింక్స్ లో కలిపి ఇస్తుంటారని చెప్పారు. కాబట్టి యువత పార్టీల్లో అలెర్ట్ గా ఉండాలని సూచించారు.

## తెలంగాణలో వైరల్ ఫీవర్స్ విజృంభణ

జ్వరం రాగా కుటుంబ సభ్యులు కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ తీసుకొస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయింది.అటు, ఇదే కామారెడ్డి – సదాశివనగర్‌లో నరేశ్ (29) అనే వ్యక్తి డెంగీతో మృతి చెందాడు. అలాగే, కరీంనగర్ – ధర్మారం మండలం నందిమేడారం గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రశాంత్ (26) జ్వరంతో ప్రాణాలు కోల్పోయాడు. ఇతను స్థానికంగా చికిత్స తీసుకున్నా తగ్గకపోవడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకున్నాడు.

ఈ క్రమంలోనే తీవ్ర అస్వస్థతకు గురి కాగా కరీంనగర్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. మరోవైపు, మహబూబాబాద్ – కొత్తగూడ మండలం హనుమాన్ తండాలో రాజేందర్, సంధ్య దంపతులు హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ దంపతులు కుమార్తెకు 5 రోజుల కిందటే జ్వరం వచ్చి తగ్గింది. స్వగ్రామంలో పని ఉందని కూతురితో కలిసి వెళ్తుండగా.. దారిలో జ్వరం ఎక్కువై ఫిట్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఆమెను నర్సంపేటకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

### ప్రతి జ్వరం డెంగీ కాదు

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలతో రోగులు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఇదే అదనుగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రతి జ్వరాన్ని డెంగీ అని చెప్పి చికిత్స కోసం భారీగా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. 'డెంగీ ఉదయం పూట కుట్టే ఏడిస్ దోమల ద్వారా వ్యాపించే ఓ సాధారణ జ్వరం.

ఇది కార్పో వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. తీవ్ర జ్వరం, తలనొప్పి, కంటి లోపలి భాగం నొప్పి, వాంతులు, విరేచనాలు, కండరాలు, కీళ్లనొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కన్పిస్తాయి. టీ – 1, టీ – 2, టీ – 3 లక్షణాలతో ప్లేట్ లెట్స్ సంఖ్య తగ్గుతుంది. అవి 20 వేలకు తగ్గినా ఇబ్బంది ఉండదు. తిరిగి అవే వృద్ధి చెందుతాయి. ప్రస్తుత సీజన్‌లో జ్వరాలతో ఎక్కువ మంది ఆస్పత్రులకు వస్తున్నారు. మరికొందరు నిర్లక్ష్యంతో సొంత వైద్యం చేసుకుంటున్నారు. అలా కాకుండా లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యున్ని సంప్రదిస్తే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.' అని వైద్యాధికారులూ సూచించారు.

## 5 కొత్త జిల్లాల ఏర్పాటు

మోదీ సర్కార్ లక్ష్యమని అమిత్ షా వివరించారు. మరోవైపు లడఖ్‌లో కొత్తగా 5 జిల్లాలు ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయంపై ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. లద్దాఖ్ విషయంలో కేంద్రం ఓ కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. అక్కడ కొత్తగా 5 జిల్లాలను ఏర్పాటు చేస్తామని ట్విటర్ వేదికగా ప్రకటించారు. అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన లడఖ్‌ను నిర్మించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంలో భాగంగానే ఈ కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించిందని అమిత్ షా తెలిపారు. ఈ క్రమంలోనే ఆ కొత్త జిల్లాల పేర్లను కూడా ప్రకటించారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే జిల్లాలకు జన్‌స్కర్, ద్రాస్, షామ్, నుబ్రా, చాంగ్‌థాంగ్ అనే పేర్లు పెట్టినట్లు వివరించారు. ఈ 5 కొత్త జిల్లాలతో ప్రభుత్వ పాలన మరింత పటిష్ఠం అవుతుందని అమిత్ షా చెప్పారు.

ప్రతీ ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని లడఖ్ ప్రజలకు అవకాశాలను సమృద్ధిగా అందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అమిత్ షా ట్వీట్ చేశారు. లడఖ్‌లో కొత్తగా 5 జిల్లాలు ఏర్పాటు చేస్తూ కేంద్ర హోంశాఖ తీసుకున్న నిర్ణయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. లడఖ్ ప్రజల శ్రేయస్సు, మెరుగైన పాలనకు ఈ కొత్త జిల్లాల ఏర్పాటు అనేది ఒక ముందడుగు అని తెలిపారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు అవకాశాలు, సేవలు మరింత చేరువ అవుతాయని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లడఖ్ ప్రజలకు అభినందనలు తెలియజేశారు. 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి.. జమ్మూ కాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అందులో జమ్మూ కాశ్మీర్ ఒకటి కాగా లడఖ్ మరొకటి. అయితే శాసనసభ లేని కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న లడఖ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పాలనా నియంత్రణలో ఉంది. ఇప్పటివరకు లడఖ్‌లో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉండగా తాజా నిర్ణయంతో వాటి సంఖ్య 7కు పెరగనుంది.

1979లో లడఖ్‌ను కార్గిల్, లేహ్ అనే రెండు జిల్లాలుగా విభజించారు. ఆ తర్వాత లడఖ్‌లో 1989లో బౌద్ధులు, ముస్లింలకు మధ్య అల్లర్లు జరిగాయి. దీంతో 1990లలోనే లడఖ్‌ను కాశ్మీరీ పాలన నుంచి విముక్తి చేయడానికి లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. 2019 ఆగస్టు5వ తేదీన లడఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా కేంద్రం ప్రకటించింది. ఇక మన దేశంలో అతి తక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో ఈ లడఖ్ ఒకటి. ఇక భారత్‌కు పొరుగు దేశాలైన చైనా, పాక్ సరిహద్దుల్లో ఉన్న ఈ లడఖ్ ప్రాంతం వ్యూహాత్మకంగా, దేశ రక్షణ పరంగా చాలా ముఖ్యమైంది.
లడఖ్‌కు తూర్పున టిబెట్ దక్షిణాన లాహౌల్, స్పితి పశ్చిమాన జమ్మూ కాశ్మీర్, బాల్టిస్తాన్ ఉత్తరాన జిన్‌జియాంగ్‌లోని ట్రాన్స్ కున్లున్ ప్రాంతం సరిహద్దులుగా ఉన్నాయి.

## ఆ మూడు నిర్మాణాలు కూల్చే దమ్ముందా.?

### – రేవంత్ సర్కార్‌కు తెలంగాణ బీజేపీ సవాల్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ కట్టడాలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపుతోంది. రాజధానిలో చెరువులు, కుంటలు, పార్కు స్థలాలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చేసింది. గత 20 రోజుల్లో 18 చోట్ల చేపట్టిన కూల్చివేతల్లో 166 నిర్మాణాలను నేలమట్టం చేసినట్లు హైడ్రా ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున, ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ సహా పలువుర మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖుల కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చేశారు. అయితే ఈ హైడ్రా కూల్చివేతలను అధికార కాంగ్రెస్ నేతలు సమర్థిస్తుంటే ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు తప్పుబడుతున్నారు. ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని మండిపడుతున్నారు. హైడ్రా పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావాలనే కొందరు నిర్మాణాలను కూల్చేసి ఆ తర్వాత చేతులెత్తేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ ప్రభుత్వానికి తెలంగాణ బీజేపీ సవాల్ విసిరింది. హైడ్రా నిస్పక్షపాతంగా వ్యవహరిస్తే ఓ మూడు కట్టడాలను కూల్చేయాలని సవాల్ చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆక్రమణలకు సబంధించిన వివరాలు ఉంచింది. 1) బండ్లగూడలోని సలకం చెరువును ఆక్రమించి ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ఫాతిమా ఓవైసీ మహిళా కాలేజీ నిర్మించారని వాటిని కూల్చాలన్నారు. 2) హైదరాబాద్ శివారు జన్వాడలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీజుకు తీసుకున్నట్లుగా చెబుతున్న ఫాంహౌస్ మరియు ఇతర బీఆర్ఎస్ నాయకుల ఆక్రమణలు కూల్చాలన్నారు. 3)కాంగ్రెస్ నేతల చెందిన ఫామ్‌హౌస్‌లు అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్ గూగుల్ ఎర్త్ మ్యాప్‌ను పోస్టు చేసి ఈ కట్టడాలను కూల్చాలన్నారు. ఈ మూడు కట్టడాలను కూల్చటం ద్వారా హైడ్రా చిత్తశుద్ధి ఏంటో తెలుస్తుందన్నారు. అయితే బీజేపీ సవాల్‌కు ప్రభుత్వం, హైడ్రా ఏ విధంగా స్పందిస్తున్నది ఆసక్తికరంగా మారింది. ఓవైసీ విద్యాసంస్థలు కూల్చేయనున్నట్లు ఇప్పటికే వార్తలు వినిపిస్తుండగా జన్వాడ ఫామ్‌హౌస్ విషయంపై కోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే.

## ధర్పల్లిలో ఘనంగా గోకులాష్టమి






**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విడిసి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు చైర్మన్ ఇంజాపూర్ మహేందర్, వైస్ చైర్మన్ అశోక్, క్యాషియర్ ప్రభాకర్, వి డి సి మెంబర్స్ పాల్గొనడం జరిగింది. గోకుల అష్టమి వేడుకలకు పురస్కరించుకొని చిన్న పిల్లలకు గోపిక,కృష్ణుడి వేషం వేసి ఒక వాహనంలో ప్రధాన వీధుల గుండా ఊరేగించి విలేజ్ కమిటీ దగ్గర ఉట్టి కట్టి గోపాల కృష్ణుడు అప్పట్లో ఉట్టి కొట్టి పెరుగు తినట్టుగా ఆనవాయితీగా వస్తున్న ఆచారాన్ని పక్కన పెట్టకుండా ధర్పల్లి వి డి సి భవనం ముందు ఉట్టికొట్టే కార్యక్రమం పెట్టారు. అందులో వడ్డెర గ్రూప్ గణేష్ మండల యూత్ ఉట్టి కొట్టడం జరిగింది. ఆనందోత్సవాల మధ్య ఆనందం పొందారు. ఈ కార్యక్రమంలో అల్లెపు పోశెట్టి , అల్లపు నరసయ్య, అల్లెపు గంగాధర్, వేముల వెంకటి, పీట్ల గణేష్, అల్లెపు ప్రవీణ్ ,శిరసు శ్రీను, దండుగుల శ్రీకాంత్, శిరీసు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### – బాలకృష్ణుని వేషాదరణలతో చిన్నారుల సందడి



**తాండూర్** తాండూర్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు చిన్నారులకు వారి వారి తల్లిదండ్రులు బాలకృష్ణుని వేషధారణలతో అలంకరింపజేసి వేడుకలను జరుపుకున్నారు. అందుకోసం ముందుగానే కృష్ణుని వేషాధారణకు అవసరమైన రెడీమేడ్ అలంకరణ వస్తువులను కొనుగోలు చేసి పెట్టుకున్నారు. ఇక కృష్ణాష్టమి పర్వదినం రావడంతో వారి పిల్లలకు కృష్ణుని వేషాలు వేసుకున్నారు. అనంతరం వారి పిల్లలను చూస్తూ తల్లిదండ్రులు మంత్రముగ్ధులవడం కనిపించింది. అయితే శ్రావణమాసంలో వచ్చే కృష్ణాష్టమి పండగకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా కృష్ణాష్టమి పండగ రోజు చాలా ప్రాంతాలలో ఉట్లు ఏర్పాటు చేసి వాటిని కొడుతుంటారు. అసలు కృష్ణాష్టమికి ఉట్లు ఎందుకు కొడతారో చాలా మందికి తెలియదు. ఇదో ధర్మసందేహంగా ఉంటుంది. సాధారణంగా శ్రీకృష్ణుడు చిన్నతనంలో ఉండగా పలువురి ఇళ్లలోకి ప్రవేశించి పాలు, పెరుగును దొంగతనం చేసేవాడు. అయితే ఆ రోజుల్లో బుల్లి కృష్ణుడి ఆగడాల నుంచి తప్పించుకోవడానికి చాలా మంది తమ పాలు, పెరుగు ఉట్టిలో పెట్టి అందకుండా పైన కట్టేవాళు అయితే కృష్ణుడు చాలా చిలిపిగా తన స్నేహితులను ఒంగోబెట్టి వాళ్లపైకి ఎక్కి ఉట్టిలోని పాలు, పెరుగును దొంగతనం చేసి తినేవాడు. ఆనాటి కృష్ణుడి గురించి పలువురికి చాటిచెప్పేందుకు, ముఖ్యంగా ఇప్పటి బాలలకు కృష్ణుడి అల్లరి గురించి తెలియజేసేందుకు కృష్ణుడి జన్మదినమైన రోజు ఉట్లు ఏర్పాటు చేసి వాటిని పగలకొట్టి సంతోషిస్తుంటారు. కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు. ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహమును పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు. ఏది ఏమైనా ఈ తరహా సంప్రదాయ పండుగలను నేటి 5 జి కాలంలో కూడా తూచా తప్పకుండా పాటించడం గొప్ప పరిణామం అని ఆధ్యాత్మికవేత్తలు ప్రశంసిస్తున్నారు. ఇలా చేయడం వల్ల రాబోయే తరానికి మన గత ఆధ్యాత్మికథ చరిత్రను కళ్ళకు కట్టినట్టు అర్థం చేపించిన వాళ్ళం అవుతామని పండితులు స్పష్టం చేస్తున్నారు.

## క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో
# గేమ్‌ఛేంజర్




టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దాదాపు పూర్తి అయినట్టు తెలుస్తోండగా.. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఈ చిత్రం విడుదలకు సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. గేమ్ ఛేంజర్ రిలీజ్ డేట్‌పై ఎప్పుడు క్లారిటీ వస్తుందా అని డైలామాలో ఉండిపోయిన అభిమానుల కోసం ఆసక్తిక వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. రాంచరణ్ పీఆర్ టీం ప్రకారం గేమ్ ఛేంజర్ ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటివరకు వచ్చిన వార్తలను కొట్టిపారేస్తూ.. తాజాగా ఇచ్చిన సమాచారంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. విడుదల తేదీపై ఇక అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలియడంతో ఆనందంలో ఎగిరిగంతేస్తున్నారు అభిమానులు. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీలో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నట్టు తెలుస్తోండగా.. తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుందట. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు

## చిత్రీకరణ దశలో ముఫాసా': ది లయన్ కింగ్'

### తెలుగు ట్రైలర్‌లో ముసాఫాకు మహేశ్ డబ్బింగ్



ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కిస్తున్న 'ముఫాసా': ది లయన్ కింగ్' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులు నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో కీలకమైన ముఫాసా పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పారు. అప్పుడప్పుడు ఈ చల్లని గాలి.. నా ఇంటి నుంచి వచ్చే జ్ఞాపకాలను గుర్తుచేస్తున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే అవి మాయమవుతున్నాయని అంటూ మహేశ్ చెప్పే డైలాగ్‌లు ఆకట్టుకునేలా ఉన్నాయి. అద్భుతమైన విజువల్స్‌తో మహేశ్ డైలాగ్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈ మేరకు మహేశ్ ట్వీట్ చేశారు. 'ముఫాసా'కు వాయిస్ ఓవర్ ఇవ్వడంపై మహేశ్ ఆనందం వ్యక్తంచేశారు. మనకు తెలిసిన, ఇష్టపడే పాత్రకు కొత్త అంకం. తెలుగులో 'ముఫాసా'కు వాయిస్‌ని అందించినందుకు చాలా సంతోసంగా ఉంది. ఈ క్లాసిక్‌కి నేను విపరీతమైన అభిమానిని కావడంతో ఇది నాకెంతో ప్రత్యేకంగా ఉంది' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. భారీ బ్జడెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు షారుక్‌ఖాన్ , ముఫాసా చిన్నప్పటి పాత్రకు ఆయన తనయుడు అబ్రం వాయిస్ ఓవర్ అందించారు. ముఫాసాకు అద్భుతమైన వారసత్వం ఉంది. అడవికి అతడే రారాజుగా ఉంటాడు. ఒక తండ్రిగా ఆ పాత్ర నా మనసుకు చేరువైంది. బాల్యం నుంచి రాజుగా ఎదగడం వరకూ ముఫాసా జీవితం ఎలా సాగిందనే విషయాన్నిఈ సినిమా చెబుతుంది. 2019లో వచ్చిన 'ది లయన్ కింగ్' తర్వాత మరోసారి ఈ పాత్ర కోసం వర్క్ చేయడం ప్రత్యేకంగా ఉంది. మరీ ముఖ్యంగా నా పిల్లలతో కలిసి వర్క్ చేయడం ఆనందంగా అనిపిస్తుందని షారుక్ తెలిపారు. ఇందులోని సింబా పాత్రకు షారుక్ పెద్ద తనయుడు ఆర్యన్ ఖాన్ వాయిస్ ఇచ్చారు.

## నాకిప్పుడు 59.. మళ్లీ పెళ్లి అంటే కష్టమే

### - ఓ ఇంటర్వ్యూలో నటుడు అమిర్ ఖాన్

ఇప్పటికైతే మరో పెళ్లి చేసుకునే ఆలోచన లేదని బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్




ఖాన్ అన్నారు. తనపై అనేక బాధ్యతలు ఉన్నాయని, అందువల్ల ఇది సాధ్యం కాదేమో అంటూ సెలవిచ్చారు. తన వ్యక్తిగత జీవితంపై ఇలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైవాహిక బంధంపై మాట్లాడారు. నటి రియా చక్రవర్తి నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో ఆయన పాల్గొన్నారు. ఇందులో రియా అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర విషయాలు తెలిపారు. బంధం ఏదైనా సరే.. సక్సెస్ లేదా ఫెయిల్యూర్ అనేది ఇద్దరు వ్యక్తులపై ఆధారపడి ఉంటుంది. వివాహ వ్యవస్థ ఇప్పుడు ఎంతో మారింది. వివాహ బంధం సక్సెస్ కావాలంటే ఏం చేయాలని రియా చక్రవర్తి ప్రశ్నించగా.. వైవాహిక బంధానికి సంబంధించి నేను రెండుసార్లు ఫెయిల్ అయ్యాను. కాబట్టి పెళ్లి విషయంలో నా సూచనలు తీసుకోకపోవడం మంచిది. నాకు ఒంటరిగా జీవించడం ఇష్టం ఉండదు. నాకంటూ ఒక భాగస్వామి ఉండాలని కోరుకుంటా. ఒకరితో కలిసి ఉండటం.. ఇష్టాయిష్టాలు, కష్ట సుఖాలు వారితో పంచుకోవడం నాకు ఇష్టం. నా మాజీ సతీమణులు రీనా, కిరణ్‌తో నాకెంతో మంచి అనుబంధం ఉంది. నా దృష్టిలో మేమంతా ఒకే కుటుంబం. జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేం. కాబట్టి వైవాహిక బంధం సక్సెస్ అవుతుందా లేదా అనేది మనం ఎలా చెప్పగలం అని సమాధానమిచ్చారు. అనంతరం, మరో వివాహం చేసుకునే ఆలోచన ఉందా? అని అడగ్గా.. నా వయసు 59 ఏళ్లు. ఇప్పుడు నాకు మళ్లీ పెళ్లి అంటే చాలా కష్టంగా ఉంది. ప్రస్తుతం నాకు ఎన్నో బాధ్యతలు ఉన్నాయి. నా కుటుంబం, పిల్లలు, స్నేహితులతో రీ కనెక్ట్ అయ్యా. నాకెంతో ఇష్టమైన వారితో సంతోషంగా సమయాన్ని ఆస్వాదిస్తున్నా. నన్ను నేను మరింత ఉన్నతంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నానని ఆమిర్‌ఖాన్ అన్నారు. 1986లో రీనాదత్తాను ప్రేమించి పెళ్లాడారు ఆమిర్ ఖాన్. 2002లో విడాకులు తీసుకున్నారు. అనంతరం ఆయన కిరణ్‌రావును వివాహం చేసుకున్నారు. 'లగాన్'కు పని చేస్తున్న సమయంలో వీరి మధ్య స్నేహం కుదిరింది. పెద్దల అంగీకారంతో 2005లో వీరి వివాహం జరిగింది. 16 ఏళ్ల వైవాహిక బంధానికి 2021లో వీరిద్దరూ స్వస్తి పలికారు.

## రేవతి సంపత్ ఆరోపణలతో సెక్రెటరీ పదవికి రాజీనామా



మలయాళ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కు జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్న సీనియర్ నటుడు సిద్ధిఖీ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తనను రేప్ చేశాడంటూ మలయాళ నటి రేవతి సంపత్ సిద్ధిఖీపై ఆరోపణలు చేసింది. అయితే ఈ ఆరోపణలు మాలీవుడ్ ఇండస్ట్రీలో పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. దీంతో మలయాళ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ పదవికి రాజీనామా చేసి ఆదివారం తన రాజీనామా లేఖను ప్రెసిడెంట్ మోహన్ లాల్‌కు అందజేశాడు. తనపై వచ్చిన ఆరోపణల కారణంగానే తాను ఈ పదవి నుంచి వైదొలుగుతున్నానని, ఈ పరిస్థితిలో పదవిలో కొనసాగడం సరికాదని ఆయన ధృవీకరించారు. తనపై వచ్చిన ఆరోపణలపై న్యాయ సలహా తీసుకున్న తర్వాత స్పందిస్తానని సిద్దిక్ తెలిపారు. అయితే రేవతి సంపత్ చేసిన వ్యాఖ్యలపై నటుడు సిద్ధిఖీ కేరళ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రేవతి సంపత్ తనపై తప్పుడు ఆరోపణలను చేస్తుందని కావాలని తన పరువు, మర్యాదలకు భంగం కలిగిస్తుందని.. ఆమె కుట్రలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేరళ డీజీపీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే సిద్ధిఖీ తనను ట్రాప్ చేసి రేప్ చేశాడంటూ రేవతి సంపత్ ఆరోపించింది. ఒక సినిమా గురించి సిద్ధిఖీ వద్దకు వెళ్లినప్పుడు నాపై అత్యాచారం చేశాడు. తనతో పాటు తన స్నేహితులను కూడా లైంగికంగా సిద్ధిఖీ వేధించాడు అంటూ రేవతి ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. రేవతి సంపత్ చేసిన వ్యాఖ్యలు మలయాళ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారాయి. అయితే మలయాళ ఇండస్ట్రీలో మహిళలపై జరుగుతోన్న వేధింపులపై కేరళ ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీ ని ఏర్పాటు చేయగా.. ఈ కమిటీ సిద్ధం చేసిన రిపోర్ట్ ఆ పరిశ్రమను కుదిపేస్తోంది. అయితే ఈ రిపోర్ట్‌కు సంబంధించి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ గత శుక్రవారం ఓ సమావేశాన్ని ఏర్పాటుచేసింది. ఇందులో లైంగిక వేధింపులను సహించేది లేదని, బాధితులకు అసోసియేషన్ అండగా ఉంటుందని జనరల్ సెక్రటరీ సిద్ధిఖీ పేర్కొన్నాడు. అయితే అతడు

## ఫన్ ఎంటర్‌టైనర్‌గా
# సుందరకాండ



నారా రోహిత్ హీరోగా వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'సుందరకాండ' సందీప్ పిక్చర్ ప్యాలస్ పతాకంపై సంతోష్ చిన్నపోళ్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వృతి వాఘని కథానాయిక. సెప్టెంబర్ 6న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసింది. 'నాది మూలా నక్షత్రం.. 5 నిమిషాలకు మించి హ్యాపీగా ఉండను' అని నారా రోహిత్ చెబుతున్న డైలాగులు అలరిస్తున్నాయి. ఇటీవల ప్రతినిధి 2 సినిమాతో మంచి విజయం అందుకున్న నారా రోహిత్ మరో క్రేజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సుందరకాండ' వృతి వాఘని కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా సెప్టెంబర్ 6న ప్రేక్షకుల విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు. ఇక టీజర్ చూస్తే.. నాది మూలా నక్షత్రం.. 5 నిమిషాలకు మించి హ్యాపీగా ఉండను.. అంటూ తన దరిద్రమైన పాత్రను వ్యంగంగా రివీల్ చేశారు మేకర్స్. నారా రోహిత్ చాలా రోజుల తర్వాత ఫన్ ఎంటర్‌టైనమెంట్‌తో రాబోతున్నట్లు తెలుస్తుంది. శ్రీదేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, కమెడియన్ సత్య, అజయ్, ÷ం గణెళిష్, అభినవ్ గోమతం, విశ్వంత్, రూపా లక్ష్మి , సునైనా , రఘు బాబు , అమృతం వాసు , అదుర్స్ రఘు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తుండగా.. ప్రదీష్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ. రోహన్ చిల్లాలే ఎడిటింగ్. ప్రొడక్షన్ డిజైన్: రాజేష్ పెంటకోట.

# డబ్బు, పలుకుబడి,రాజకీయ అండ

### చిత్రసీమలో క్యాస్ట్ కౌచింగ్‌పై గాయని చిన్మయి



మళయాల చిత్రసీమలో క్యాస్ట్ కౌచింగ్‌పై జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ పై గాయని చిన్మయి తొలిసారి స్పందించారు. కమిటీ పనితీరును ఆమె ప్రశంసించారు. వుమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ నిర్ణయం వల్లే ఈ కమిటీ నివేదిక సిద్ధం చేయగలిగిందని చిన్మయి తెలిపారు. రాజకీయ బలం, డబ్బు వల్ల ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిని శిక్షించడం కష్టంగా మారిందని ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె అభిప్రాయపడ్డారు. వుమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పటివరకూ ఇలాంటిది ఏ పరిశ్రమలోనూ జరగలేదు. ప్రతీ ఇండస్ట్రీలో ఇలాంటి పరిస్థితులు ఉంటాయనేది బహిరంగ రహస్యం. చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులు సాధారణమని అందరూ భావిస్తుంటారు. ఇలాంటి ఘటన జరిగిందని చెప్పినా నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవడం లేదు. కొన్నేళ్లపాటు కేసు నడుస్తూనే ఉంటుంది. అధికారం, రాజకీయ బలం, డబ్బు వల్ల వారిని శిక్షించడం కష్టతరంగా మారిందని చిన్మయి తెలిపారు. అనంతరం ఆమె తనకు ఎదురైన పరిస్థితులు గుర్తు చేసుకున్నారు. తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తి తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించాడని.. అతడి గురించి బయటకు వచ్చి ధైర్యంగా మాట్లాడినందుకు తనకు ఆ పరిశ్రమలో వర్క్ లేకుండా చేశాడని చెప్పారు. కోలీవుడ్‌లో వచ్చిన ఎన్నో చిత్రాల్లో మనసుని హత్తుకునే పాటలు పాడి గాయనిగానే కాకుండా డబ్బింగ్ ఆర్టిస్ట్‌గానూ మంచి పేరు తెచ్చుకున్నారు చిన్మయి. విదేశాల్లో ప్రోగ్రామ్ కోసం వెళ్లినప్పుడు గీత రచయిత వైరాముత్తు తనని వేధింపులకు గురి చేశాడని, ఆయన మంచివాడు కాదని మీటూ వేదికగా ఆమె షాకింగ్ కామెంట్స్ చేశారు. అతడు చెప్పిన మాటలు విననందుకు తన కెరీర్‌పైనే దెబ్బ కొట్టాడని ఆమె గతంలో ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆ పరిశ్రమ చిన్మయిని బ్యాన్ చేసింది. దాదాపు ఐదేళ్ల బ్యాన్ తర్వాత ఆమె ఇటీవల 'లియో'లో త్రిష పాత్రకు డబ్బింగ్ చెప్పారు. దీనిపై ఆనందం వ్యక్తంచేశారు. మూవీ మేకర్స్‌కు ధన్యవాదాలు చెబుతూ పోస్ట్ పెట్టారు.

# రామంతపూర్ చెరువును కాపాడండి

## హైడ్రా కమిషనర్ రంగనాథ్

**- అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి**

**- బఫర్ జోన్ లో, చెరువులో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చి వేయండి**

**- కంపు వాసన కొట్టే రామంతపూర్ చెరువును సుందరీకరించండి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ఎఫ్ టి ఎల్ లో నిర్మాణాలు, బఫర్ జూన్లో నిర్మాణాలు, చేపట్టిన ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకుండా ఉంటున్నారంటే, రాజకీయ పార్టీ నాయకులే కారణమా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైడ్రా అక్రమ నిర్మాణాలను చెరువుల్లో నిర్మించిన నిర్మాణాలను ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేస్తున్న ఉప్పల్ సర్కిల్ లో మాత్రం ఇప్పటివరకు అనుమతి లేని లేవట్లలో చెరువు కబ్జా చేసిన కట్టడాలను అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉంటున్నారంటే దానికి కారణం ఏమిటంటే ప్రజల ప్రశ్నిస్తున్నారు. రామంతపూర్ పెద్ద చెరువును ఆనుకొని కబ్జా చేసి ఎన్నో నిర్మాణాలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, పార్టీ అధికారంలో ఉన్నా కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా అక్రమ కట్టడాలను ఎఫ్ టి ఎల్లో బఫర్ జోన్



నిర్మించిన కూడా చూస్తూ ఉన్నారంటే, రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చాక, ప్రత్యేక అధికారిని నియమిస్తూ హైడ్రా ను అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని కమిషనర్ రంగనాథ్ కు బాధ్యతలు అప్పజెప్పిన ఉప్పల్ సర్కిల్లో మాత్రం ఇప్పటివరకు బఫర్ జోన్ లో , ఎఫ్ టి ఎల్లో నిర్మించిన కట్టడాలను అధికారులు వాటి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో,అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని, అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రామంతపూర్ పెద్ద చెరువులో ఒకప్పుడు చాపలు పట్టుకునే వారు, ఇప్పుడు ఆ నీళ్లు కంపు వాసనతో చుట్టుముట్టు, అక్కడ జీవించే ప్రజలకు కంపు దుర్గంధంతో వ్యాధులు వ్యాపిస్తున్నాయని, అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపడుతలేరని, రామంతపూర్ చెరువును పరిరక్షించాలని ఎన్నోసార్లు అధికారులకు స్థానిక ప్రజలు నాయకులు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక హైడ్రా ను నియమించినందుకు సంతోషిస్తున్నామని, హైడ్రా పేరు వింటేనే కబ్జా కోరు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎప్పుడు ఎక్కడ ఏ కట్టడాలను బుల్డోజర్లతో కూల్చివేస్తారని అనుమతులు లేకుండా చెరువుల్లో నిర్వహించిన కట్టడాలను హైడ్రా కూల్చివేస్తుంది అంటే, ప్రభుత్వ అధికారులు మున్సిపల్ అధికారులు ఎంతవరకు లాలూచీపడి అనుమతులు ఇచ్చారో హైడ్రా కమిషనర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్థం చేసుకోవాలని అనుమతులు ఇచ్చిన అధికారుల పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రామంతపూర్ చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని, బడా బాబులు రాజకీయ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి బఫర్ జోన్ చెరువుల్లో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు నిర్మించాలని అలాంటి నిర్మాణాల పై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని, కొంతమంది రాజకీయ నాయకులకు అవగాహన లేకుండా ఇప్పుడు కట్టుకున్న వాటిని ఎలా కోలుస్తారని, వారు లోన్లు తీసుకొని ఈఎంఐలు కడుతున్నారని, అలాంటి ఇండ్లను మున్సిపల్ అధికారులు హైడ్రా అధికారులు ఎలా కులుస్తారని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఎన్నోసార్లు ఎన్నో ఉత్తర్వులు జారీ కూడా కొంతమంది రాజకీయ నాయకులు వారి మాటలు వినకపోక బఫర్ జోన్లలో ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపట్టినారని, ఎంతో విస్తీర్ణత గల రామంతపూర్ చెరువును కబ్జాలకు గురి చేశారని, ఇప్పుడైనా అధికారులు రామంతాపూర్ పెద్ద చెరువు చుట్టుపక్కల ఉన్న అక్రమ నిర్మాణాల పై చర్యలు చేపడతారా లేదా వేచి చూడాలి.

రామంతపూర్ చెరువు 50 ఎకరాలు విస్తరణ ఉండేదని, ఇప్పుడు పది ఎకరాలు కూడా లేదని, ప్రభుత్వ అధికారులు అనుమతులు ఇచ్చి చెరువులోనే ఇండ్ల నిర్మాణాలు చేపట్టారని గతంలో హైకోర్టు 4462/2005,24260/2018, పిటిషన్ లో అక్రమంగా వెలిసిన ఇండ్లను అపార్ట్మెంట్లను తొలగించాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ మున్సిపల్ అధికారులు అమలు పరచకుండా, రాజకీయ నాయకుల పలుకుబడికి, మున్సిపల్ అధికారులు కుమ్మక్కై వాళ్ళకు అనుకూలంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రామంతపూర్ పెద్ద చెరువు సర్వే నెంబర్ 42 43 లో నిర్మాణాలు చేపట్టారని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి నిర్మాణాలను తొలగించి రామంతాపూర్ చెరువును కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణలో 5 వేలు దాటిన

# డెంగ్యూ కేసులు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సీజనల్ వ్యాధులపై డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ తాజాగా డేటా విడుదల చేసింది. అయితే హై రిస్క్ డెంగ్యూ కేసులు ఈ 2024 జనవరి 1వ తేదీ నుంచి ఆగస్టు 25 వరకు మొత్తం 5372 కేసులు నమోదు అయినట్లు అందులో పేర్కొంది. అయితే అత్యధికంగా ఈహై రిస్క్ డెంగ్యూ కేసులు హైదరాబాద్‌లో 1,852 నమోదమయ్యాయి. ఇక ఆ తర్వాత జిల్లాల వారీగా చూస్తే.. సూర్యాపేట 471, మేడ్చల్ మల్కాజిగిరి 426, ఖమ్మం 375, నల్గొండ 315, నిజామాబాద్ 286, రంగారెడ్డిలో 232 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి.

## ప్రస్తుతం పెళ్లి ప్రణాళికలు లేవు...



ప్రస్తుతానికి వివాహ ప్రణాళికలు ఏమీలేవని... అలా అని వాటిని తోసిపుచ్చలేమని ఏఐసీసీ అగ్రనాయకుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇటీవల జమ్ము కశ్మీర్‌లో పర్యటించిన ఆయన శ్రీనగర్‌కు చెందిన విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ యువతి పెళ్లి గురించి అడిగారు.యువతులతో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ... పెళ్లి చేసుకోవాలని మీ పెద్దల నుంచి ఒత్తిడి వస్తుందా? అని అడిగారు. ఈ సమయంలో ఓ యువతి మీరు వివాహం ఎప్పుడు చేసుకుంటారని ఎదురు ప్రశ్నించింది.దానికి రాహుల్ గాంధీ నవ్వుతూ సమాధానం చెప్పారు. ఇరవై ముప్పై ఏళ్ల నుంచి ఈ ఒత్తిడిని అధిగమిస్తూ వస్తున్నానన్నారు. ఇప్పుడు పెళ్లి ప్రణాళికలు లేనప్పటికీ, కొట్టి పారేయలేమన్నారు.ఈ సమయంలో విద్యార్థులు జోక్యం చేసుకొని, పెళ్లి చేసుకుంటే తమను పిలవాలని కోరారు. తప్పకుండా అందర్నీ ఆహ్వానిస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ అగ్రనేత తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

## బిఆర్ఎస్ చేసింది వ్యభిచారమా.?

# కాంగ్రెస్ చేసేది సంసారమా.?

- ఇసుక దందాలు వ్యతిరేకించిన కాంగ్రెస్ నాయకులు నేడు పల్లకి మోస్తున్నారు
- ఏజెన్సీ ములుగు జిల్లాలో జరిగేది ఏమిటి.?
- ఆనాడు ఆరు గంటలకే మూసిన లోడింగ్ నేడు రాత్రి 12 గంటల వరకు ఎలా అవుతుంది.?
- ఏజెన్సీ ప్రధాన రహదారులపై వందలాది లారీలు ఎందుకు నిలుస్తున్నాయి
- ఆనాడు నీతులు చెప్పిన ప్రజాప్రతినిధులు నేడు మౌనం ఎందుకు
- అండగా నిలిచేది ఎవరు అరాచకాలకు పాల్పడేది ఎవరు.?
- ఏజెన్సీ జిల్లాకు గ్రామానికి ఒక ఇసుక క్వారీ ఎలా వచ్చింది.?
- మంత్రి సమాధానం చెప్పండి





**ములుగు ములుగు (ప్రశ్న న్యూస్)** ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఏటూరునాగారం మంగపేట వాజేడు వెంకటాపురం మైదాన ప్రాంత నాయకులకు ఏజెన్సీ ప్రాంత ఇసుక కావాలి. ఏజెన్సీ ప్రాంత ప్రజల ఓట్లు కావాలి. కానీ వారికి రవాణా సౌకర్యం వద్దు. రెవిన్యూ డివిజన్ వద్దు. అగ్నిమాపక కేంద్రం వద్దు. కానీ ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక మాత్రం అనేకంగా కావాలా.? నాడు ప్రతిపక్షంలో ఇసుక మాఫియా పైన స్పందించిన నాయకురాలు నేడు మంత్రి. కానీ అప్పటికంటే ఇప్పుడే జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అనేకంగా పెరిగింది. అంటే నీతులు చెప్పే నాయకులే నేడు తప్పులు చేస్తున్నారా.? లేదంటే అధికారంలో ఉన్నప్పుడే సంపాదించాలి అనుకుంటున్నారా.? జిల్లాలో ఆనాడు ఆరు గంటలకే ముగిసిన లోడింగ్ నేడు అర్ధరాత్రి 12 గంటల వరకు జరుగుతుంది. గిరిజన సొసైటీ పేరుతో గిరిజనులకు ఉపాధి కల్పించకుండా భారీ యంత్రాలతో తవ్వకాలు జరుపుతూ రాత్రి పగలు అనే తేడా లేకుండా లోడింగుకు 5000 చేస్తూ బకెట్ కు 2000 రూపాయలు వసూలు చేస్తున్నారు. జిల్లాలో అధికంగా ఇసుక రవాణా పెరగడంతో ఏజెన్సీ ప్రధాన రహదారులపై వందలాది లారీలు నిలుస్తున్నాయి అంటూ మండిపడ్డారు. లారీలు నిలపడం వలన ప్రధాన రహదారులపై అనేకంగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ లేని క్వారీలు కూడా ప్రతిరోజు లోడింగులు జరుగుతున్నాయి అంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చలానా కట్టేది కొంతైతే అధికలోడుతో లారీలు వెళుతున్నాయి. ములుగు జిల్లాలో ప్రతి గ్రామానికి ఇసుక క్వారీ ఏర్పాటు చేసి అనేకంగా జీరో దాందా కొనసాగిస్తున్నరు. ఆనాడు నీతులు చెప్పిన ప్రతిపక్ష నాయకులు నేడు అధికారంలోకి రాగానే పల్లకి మోస్తున్నారు అదే అదునుగా భావించిన ఇసుక మాఫియా ప్రధాన రహదారులపైనే లోడింగ్ జరుపుతూ అర్ధరాత్రి జిరో దందాలు చేస్తున్నారు అంటూ మీడియాకు తెలిపారు. వాజేడు మండలం ధర్మారం సమీపంలో లక్ష్మీపురం రాంపురం ఇసుక క్వారీల్లో ఎలాంటి ఆన్లైన్ లేకపోయినా వందలాది లారీలు లోడింగ్. టి ఎస్ ఎం డి సి అధికారులపై నిందలు వేస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వా ఆదాయానికి గండి కొడుతూ జేబులు నింపుకుంటున్నారు అంటూ హెచ్చరిస్తున్నారు. అక్రమ రవాణా అరికట్టాలి అనుకున్నప్పటికీ అధికారులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు దిగడంతో అధికారులు వెనకడుగు వేస్తున్నారు అంటూ మండిపడ్డారు. జిల్లాలో ఎక్కడ చూసినా ఇసుక క్వారీలు అనేకంగా ఉన్నాయి అంటూ ఆవేదన చెందుతున్నారు ములుగు జిల్లాలో గొప్పలు చెప్పి గెలిచిన మంత్రికి ఇసుక దందాల పైన తప్ప అభివృద్ధి పైన ఆలోచన లేదా . ఆనాడు ములుగు జిల్లాలో బీఆర్ఎస్ నేతలు ఇసుక దందాలు చేసి కోట్ల రూపాయలు సంపాదించారు అంటూ చెప్పిన ఆనాటి ఎమ్మెల్యే నేడు మంత్రి అయినంక గతం మరిచిపోయి జిల్లాలో అనేక ఇసుక క్వారీలు ఏర్పాటు చేసి డబ్బు సంపాదిస్తున్నారా అంటూ ప్రశ్నిస్తున్నారు. అసలు ములుగు జిల్లాకు ఎన్ని క్వారీలు ఎలా అనుమతులు వస్తున్నాయి అంటూ ఆయన ప్రశ్నించారు. జిల్లాలో ఎక్కడ చూసినా ప్రధాన రహదారులపై లారీలు ఉంటూ ప్రతిరోజు వేలాది లారీల ఇసుక మహా నగరాలకు తరలిస్తున్నారు ఇప్పటికైనా మంత్రి స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న ఇసుక క్వారీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## బోయిన్ పల్లిలో భారీగా

# డ్రగ్స్ పట్టుకున్న పోలీసులు

**- 8:5 కోట్ల విలువైన 8 కిలోల యాంఫెటమైన్ డ్రగ్స్,3 నిందుతులు,3 కార్లు,3 సెల్ ఫోన్లు స్వాధీనం**

**- సుచిత్రలో పసిగట్టి డైరీ ఫాం వద్ద అదుపులోకి తీసుకున్న బోయిన్ పల్లి పోలీసులు**

**- సంగారెడ్డి గుమ్మడి దారులకు చెందిన నిందితులు**





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు సరఫరా చేసే ముఠాలను పసిగట్టి అంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులకు సూచనలు చేసిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో తెలంగాణ హెూం శాఖ నుంచి ప్రత్యేక అనుమతులుతో ఎక్సైజ్, నార్కోటిక్ అధికారులు జాయింట్ ఆపరేషన్లతో నగరంలో ఎదో ఒక చోట డ్రగ్స్, గంజాయి పెద్ద సంఖ్యలో పెట్టుకుంటున్నారు.విశ్వనీయ సమాచారం మేరకుఅంతరాష్ట్ర మూలాలను కనిపెడుతూ వారి వద్ద నుంచి భారీ స్థాయిలో పెడ్లర్లు కొనుగోలు చేస్తున్న విషయం తెలుసుకోవడమే కాకుండా ఆశ్చర్యపోయే సమాచారం బహిర్గతం చేసిన పోలీసులు.ముఖ్యంగా పెడ్లర రూపంలో నగర యువతనే ముందస్తు వరుసలో ఉండడం అధికారులను ఆశ్చర్యపరిచింది.చదువుకునే విద్యార్థులు పెద్ద మొత్తంలో మత్తుకు బానిస అవుతున్నారని దర్యాప్తులో వెల్లడైంది.నగరంలో ఉన్న మూడు కమీషన్ రేట్ కార్యాలయం పరిధిలో కొన్ని టీంలుగా ఫాం అయ్యి అంతరాష్ట్ర మాదకద్రవ్యాల మూఠాలను వ్యాపారానికి చెక్ పెడుతున్నారు.కానీ మూఠా నాయకులు మాత్రం పోలీసుల వేటకు చిక్కకుండా కొత్త కొత్త ఆలోచనలతో సిటిలో పలు ప్రాంతాలకి సరుకును సరఫరా చేస్తున్నారు.అయినా కూడా కొంత మంది నగర పోలీసులకు అడ్డంగా దొరికిపోతున్నారు. మరి కొన్ని మూఠాలు సినిమా ఫిక్కీ తరహాలో సరుకును సరఫరా చేస్తున్న కూడా అధికారుల వలకు చిక్కక తప్పడం లేదు.సాక్షత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు మేరకు తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యారహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నారు.ఈ నేపథ్యంలో ఉత్తర మండలం బేగంపేట డివిజన్ బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ అధికారులు బోయిన్ పల్లి పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో పట్టుబడ్డ భారీ డ్రగ్స్.అధికారులకు విశ్వసనీయ సమాచారం మేరకు సుచిత్ర నుంచి ప్యారడైజ్ వైపు భారీగా డ్రగ్స్ తరలిస్తున్నట్లు విషయం తేలియడంతో, నాగపూర్ హైవే పై వెళ్తున్న సమయంలో పోలీసులను పసిగట్టి దారి మర్లిస్తున్న సమయంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి వాహనాన్ని వెంబడించి సుచిత్ర నుంచి ప్యారడైజ్ వైపు వెళ్లాల్సిన వాహనం ఒక్కసారిగా డైరీ ఫాం రోడ్డు వైపు అతివేగంతో నడుపుతూ ముందుకు పోతున్న సమయంలో పోలీసులు వెంబడించి కారుని అదుపులోకి తీసుకున్నారు. తనీఖిలు చేసిన అనంతరం పోలీసులు షాక్కుగురయ్యారు. గతంలో ఉత్తర మండలం పరిధిలో ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ పెట్టుకోలేదన్నారు. పట్టుకున్న సరుకు బహిరంగ మార్కెట్లో సుమారు ఎనిమిదిన్నర కిలోల డ్రగ్స్ ఎనిమిది కోట్ల రూపాయలు ఉంటుందన్నారు.అలాగే సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన నాగరాజు, క్యాబ్ డ్రైవర్ వినోద్ కుమార్ అరెస్టు. అదిగాక దుండిగల్ కు చెందిన శ్రీశైలం పరారీలో ఉన్నాడు. ఈ ముగ్గురు హైదరాబాద్ నగరంలో పలువురుకి ఈ డ్రగ్స్ విక్రయించే ఆలోచనతో వస్తున్న సమయంలో పోలీసులు అధికారులకు అడ్డంగా దొరికిపోయారు.ఏదేమైనా తెలంగాణ పోలీసులు గత కొంత కాలంగా ఆపరేషన్ దూళిపేట్ పేరుతో,నగరంలో వివిధ ప్రాంతాల్లో విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేస్తున్నారు.నార్కోటిక్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు లాండ్ అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా చేస్తున్న ఆపరేషన్ లు సత్ఫలితాలు ఇస్తున్నాయి.ఇలానే కొనసాగుతే తెలంగాణ రాష్ట్రం మాదకద్రవ్యాల నుంచి క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588